GOVERNMENT OF INDIA
NATIONAL LIBRARY, CALCUTTA.

Class No. Te 294.5

Book No. SU758

N. L. 38.

MGIP Santh.—S1—30 LNL/58—9-4-59—50,000.

శ్రీ వైఖానస గ్రంథమాలా

తృతీయకుసుమము.

శ్రీరామభద్రస్తుతి శతకము.

శ్రీమాన్,

ఇలత్తూరు సుందరరాజ భట్టాచార్య విరచితము.

సవ్యాఖ్యానము.

శ్రీమాన్,

ఉ. చ. శ్రీనివాస భట్టాచార్యకృతాంధ్ర

టీకాతాత్పర్య సహితము.

గ్రంథమాలా సంపాదకులు.

యన్. బి. డి. శేషాచార్యులు.

మురహరి ముద్రణాలయ ముద్రితము.

చెన్నపురి.

దీని వెల)

కాపీరైట్ రిజిష్టర్డు.

1916

శ్రీరామానుజాయనమః.

శ్రీ వైఖానస గ్రంథమాల

ప్రధానపోషకులు.

శ్రీమాన్ - ఆయుర్వేదమార్తాండ భిషఙ్మణి వైద్యరత్న, పండిత, డి - గోపాలాచార్యులు,
ఏ. వి. యస్. గారు, చెన్నపురి.

శ్రీమాన్ - వేదాంతం, ఆనందాచార్యులుగారు, తెన్నేరు.

,, అర్చకం, వెంకటరాఘవాచార్యులుగారు, ఆనగొంది సంస్థానము.

,, కొలివర, యోగానంద నరసింహాచార్యులుగారు, మంగళగిరి.

,, నేటివ్ డాక్టర్, డి - హనుమాచార్యులుగారు, ఈగావారిపాలెము.

,, డి - హనుమాచార్యులుగారు, గూడ్సుక్లర్కు, బెజవాడ.

NATIONAL LIBRARY
NO. 3247
DATE 26.12.57
CALCUTTA

పోషకులు.

శ్రీమాన్ - తిరుమల దేవస్థాన అర్చకం, శేషాద్రిదీక్షితులుగారు,	తిరుపతి.
,, అర్చకం, పరాంకుశం, శేషాచార్యులుగారు,	గాజులమండెము.
,, ఉ-చ-శ్రీనివాస భట్టాచార్యులుగారు,	శనివారపేట.
,, రొంపిచర్ల, భట్టర్, శ్రీనివాసాచార్యులుగారు,	శ్రీ వైఖానస విద్యానిలయము ఆకులమన్నాడు.
,, దేరయాజనం, వెంకటరామాచార్యులుగారు,	యీలూరు.
,, రొంపిచర్ల, భట్టర్, నరసింహాచార్యులుగారు,	నందివాడ.
,, ముక్తేవి, చలమాచార్యులుగారు,	కురుమద్దాలి.
,, దీవి, వెంకటాచార్యులుగారు,	వణుకూరు.
,, నల్లాని, వెంకటప్పలాచార్యులుగారు,	ముక్తిపల్లి అగ్రహారము.
,, వినుకొండ, నరసింహాచార్యులుగారు,	నేటివ్ డాక్టర్, పేటపాలెము.
,, అర్చకం, రామాచార్యులుగారు,	ముదిగిరి.
,, కరికృష్ణ భట్టాచార్యులుగారు,	పొన్నూరి.
,, వేదాంతం, వెంకటాచార్యులుగారు,	శనివారపేట.
,, నారాయణం, శేషాచార్యులుగారు,	ఉల్లిపాలెం.
,, గ్రంథిపురి, కృష్ణమాచార్యులుగారు,	కోసానగరము.
,, వినుకొండ, రాఘవాచార్యులుగారు,	మాన్యల్లూరు.
,, గ్రంథిపురి, శేషాచార్యులుగారు,	గొనసపూడి.
,, దీవి, శేషభట్టాచార్యులుగారు,	ఎడ్లపల్లి.
,, వేదాంతం, కృష్ణమాచార్యులుగారు,	పోరంకి.
,, వాకాని, సీతారామాచార్యులుగారు,	మన్నారు పోలూరు.
,, గ్రంథిపురి, పురుషోత్తమాచార్యులుగారు,	గుమ్మడిపూడి.

సహాయకులు.

శ్రీమాన్ - రొంపిచర్ల, వెంకటకృష్ణమాచార్యులుగారు,	యార్లగడ్డ.
,, వేదాంతం, వెంకటరామాచార్యులుగారు,	కపిలేశ్వరపురము.
,, దీవి, శ్రీరామాచార్యులుగారు,	ఉయ్యూరు.

శ్రీరామ చంద్రాయనమః

శ్రీ వైఖానస.

వ్యాసములవ్రాయుడు! చందాదారులుగండు!

ఈ పత్రిక ప్రతిమాసమున పూర్ణిమరోజున వెలువడుచుండును. ఇందు వైఖానసుల కుపయుక్తములగు విషయములనెల్ల చర్చించుటయే గాక విద్యాభివృద్ధికరములగు నవీనచిత్రవచనములు అపూర్వనాటకములు, నీతులు, వింతలు, వినోదములు, మొదలగు విషయములెల్ల ప్రకటింపఁబడుచుండును.

ఆదివైష్ణవులెల్ల వారివారి యభిప్రాయముల నిరభ్యంతరముగ పత్రికాముఖమున వెల్లడింప వీలుకలదు. సమయనుతిక్రమింపక మునుపే మేలుకొని యితరమతములతో పాటువన్నెకెక్క ప్రయత్నించ వలయుననియే. ఈపత్రికాస్థాపన ముఖ్యోద్దేశము.

శ్రీవైఖానస మహాశయులెల్ల నిక్కార్యమునకు తోడ్పడకున్న నిరవేరుట దుర్లభముగాన ప్రతివారును చందాదారులుగను, విలేఖకులుగను నుండి పత్రికను నిరంతరాయముగ నభివృద్ధికిఁ దేగలరని నమ్ముచున్నాడ.

ప్రతివారికిని సులభమగునట్లు సంవత్సర చందా రు. 2-4-0 లు నిర్ణయించబడెను.

200 చందాదారులు చేరినవెంటనే పత్రిక ప్రారంభింపఁబడును.

వ్రాయువారు:—

మానేజరు, శ్రీవైఖానస

ఈగావారిపాలెము, సత్యవేడుపోష్టు,

చెంగల్పట్టుజిల్లా, అని వ్రాయుడు.

శ్రీరామో విజయతే.

సంపాదకీయ భూమిక.

ఆర్యులారా!

ఈ రామభద్రస్తుతి శతకమను గ్రంథము నీ గ్రంథమాలలోఁ జేర్చుట మిక్కిలి యుపయోగకరముగా నున్నను, ఈ గ్రంథమాలా ద్వితీయ కుసుమమగు బ్రహ్మాండపురాణమున అర్థపంచకవివరణాది సందర్భమున మోక్షమునకు సాధనములయిదని వివరించుతఱి, కం. “కర్మ జ్ఞానంబులునతి। నిర్మలభక్తియు...దురితహరంబుల్” అను నీపద్యమున భక్తియే మోక్షమునకు ముఖ్యసాధనమనియు, భక్తియన సీ. “అఖిలేశు...ధ్యానమొనరించుటయె భక్తి” అను నీవాక్యముచే నిశ్చల చిత్తమున భగవంతుని యెల్లప్పుడును తలంచుటయె భక్తియని తెలిపియుండుటం జేసియు, అట్టి ధ్యానము భగవద్గుణవర్ణనారూపములగు స్తోత్రములచేఁగాని మానవులకు సమకూరదు గాన నియ్యది భగవదవతారరూపుఁడగు శ్రీరామచంద్రునిస్తుతిరూపమగుటం జేసియు, శ్రీవైఖానసకులతిలకులును శ్రీ...మతగ్రంథ వ్యాఖ్యాకర్తలును నగు శ్రీమాన్ - ఇలత్తూరు. సుందరరాజ భట్టాచార్యులవారు భక్తిపారవశ్యంబున నాందీరూపముగఁ జెప్పంబడినదనియు, శ్రీ వారిచే సంస్కరింపంబడిన గ్రంథముల నిఁకమీఁద నీ గ్రంథమాలలోఁ జేర్ప నుద్యమించియుండుటం బట్టియు, నీ శతకమును ఈ గ్రంథమాలా తృతీయకుసుమముగఁ జేర్చి చందాదారుల కందఁ జేసినాఁడ ఈ గ్రంథమున కాంధ్రటీకాతాత్పర్యములను రచియించి శ్రీ వైఖానస భగవచ్ఛాస్త్ర గ్రంథమాలయను దానిని స్థాపింప నుద్దేశించియు, మా ప్రార్థన ననుసరించి వారియుద్యమము మా గ్రంథమాలతో చరితార్థమగునని యేకీభవించి ప్రీతి పూర్వకముగ నీ శతకమును గ్రంథమాల కొసంగి మిక్కిలి సాహాయ్యమొనరించిన శ్రీమాన్-

ఉ. చ. శ్రీనివాస భట్టాచార్యులవారికి మిక్కిలి వినయముతో ప్రణతి శతంబు లర్పించుచున్నాఁడను.

ఈ గ్రంథమాలాభివృద్ధికి కారకులును, శ్రీ వైఖానస విద్యా నిలయాధికారులును నగు శ్రీమాన్, రొంపిచర్ల, భట్టర్, శ్రీనివాసాచార్యులవారికిని, గ్రంథమాలా ప్రోత్సాహకులగు శ్రీమాన్, దేవయజనం, వేంకట రామాచార్యులవారికిని, నిరంతరసహాయకులగు బ్రహ్మశ్రీ, పండిత, నుదురుపాటి, విశ్వనాథశాస్త్రులవారికిని, కృతజ్ఞతాపూర్వకముగ ప్రణామ సహస్రము లర్పించుచున్నాఁడ.

ఇట్లు, సుజనవిధేయుఁడు.

యన్. వి. డి. శేషాచార్యులు.

శ్రీరామోజయతి.

ఉపోద్ఘాతము.

శ్రీరామభద్రస్తుతి శతకమును

ఈ గ్రంథమును రచించినది శ్రీమాన్, సుందరరాజ భట్టాచార్యులవారు. వీరు శ్రీవైఖానస సూత్రులు. శ్రీ వరదరాజ భట్టాచార్యులు వారికిని శ్రీమతి, కృష్ణాంబికయను సతీలలామంబునకును. శుభకృత్సంవత్సరంబున శ్రీరామ చంద్రునింబలె వీరు జనించినట్లును, బుద్ధి ప్రభావాదులచే దేవగురునింబోలె సర్వాతిశయులనునై అనేకగ్రంథ రచనా పాండిత్యం బపారముగ కల్గినవారగుటయు, వీరిచరిత్రము స్పష్టమగుచున్నయది. వీరు తిరునల్వేలి జిల్లాలోచేరిన ఇంద్రూరను గ్రామమున నివసించియుండిరి. ఇప్పటికిని వీరి కుమారులు శ్రీమాన్, వరదరాజ భట్టాచార్యులు వైనుడివిన గ్రామంబున నివసించియున్నారు. వీరీ గ్రంథమును కల్యాది 4961-సంవత్సరమున రచియించినట్లు ఈగ్రంథ వ్యాఖ్యాతలు గనబఱచిన

శ్లో. పదభవ హాయన మితే కలౌ కృతం సుందరార్య కవినా
శ్రీరామ స్తుతిశతకం భక్త్యా ప్రీత్యై రఘుప్రభోర్జయతి.

అను నీశ్లోకముచే దెలియుచున్నది. పైకనుపఱచిన కాలమునకు సరిగా లెక్కించి చూడ ఇప్పటికి 85-సంవత్సరములు గడచినట్లు స్పష్టమగుచున్నది.

ఈకవి కులాగతంబులు ఈశతక మొకదానినే కాక యింక ననేకగ్రంథముల రచియించియున్నారు. అవి యెవ్వియన,

1. శ్రీరామభద్రవిజయచంపు. గ్రంథలిపి.
2. శ్రీ హనుమద్విజయ నాటకము. ఆంధ్రలిపి.
3. వైదర్భీ వాసుదేవ నాటకము. నాగరలిపి.
4. స్వప్నపాదవిజయము. ఆంధ్రలిపి.
5. శ్రీనివాస దీక్షిత చరిత్రము. ఆంధ్రలిపి.
6. శ్రీలక్ష్మీ విశిష్టాద్వైత భాష్య వ్యాఖ్యానము. ఆంధ్రలిపి.
7. పారమాత్మికోప నిషద్భాష్య వ్యాఖ్యానము. గ్రంథలిపి.
8. శ్రీవైఖానస మహిమమంజరి.
9. కృష్ణార్యాశతకము. గ్రంథలిపి.

ఈ గ్రంథములన్నియు అముద్రితములు. ఇందు 8-నెంబరు గ్రంథముమాత్రము ముద్రితము.

1. రుక్మిణీపరిణయనాటకము,
2. గోదాపరిణయచంపు.
3. శంకుతక చంపు వ్యాఖ్య.
4. నీతి రామాయణము (శ్లేష కావ్యము)

5. వాసుదేవ పరతత్త్వ నిరూపణము. | 7. రహస్య త్రయసారము.
6. ఉత్తమ బ్రహ్మవిద్యాసారము. | 8. విశాఖమహారాజవిజయకనకస్రమాల

ఇవన్నియు సముద్రితములు.

ఇవిగాక యింకయు ననేకగ్రంథములు వీరిచే రచియింపఁబడినట్లు తెలియుచున్నది. వీరి గ్రంథములయందు శ్రీమదాంజనేయ వరప్రసాద మహిమచే తాము కవితా ప్రతిభ నందినట్లు వ్రాసియున్నారు. మఱియు నీగ్రంథమున,

శ్లో. హనూమతో భక్తి రహో రఘూణాం
పత్యౌ మహాత్మ్యగ్రసరస్యయస్మాత్
ఆయుస్స్వయం స్తౌతి పరంపనాథం
జిహ్వం ప్రహీణ్యస్న పిమాద్వశాంచ.

అను నీ నూరవశ్లోకముచేతను గలిగిన యాంజనేయ భక్త్యతిశయమును వ్యక్తపఱచెను.

ప్రకృతగ్రంథమున రెండవశ్లోకము మొదలుకొని 12-శ్లోకమువఱకు ప్రేయోలంకారమును, 18-శ్లోకమున శ్లేష, భిత్తికాభేదాద్యవసాయ మాలాతిశయోక్తియు 1-4-15 శ్లోకములయందు వ్యతిరేకాలంకారమును, 16-17-18 శ్లోకములయందు శ్లేషమాలోపమయు, 19-20 శ్లోకములయందు కావ్యలింగంబును, ఇవివిధముగ అర్థాలంకారములు, తఱచుగఁ జెప్పఁబడినవి. యమకము, అను ప్రాసము మున్నగు శబ్దాలంకారంబులును గ్రంథాంతమున చక్ర, పద్మ, నాగాదిబంధ విశేషంబులును చెప్పఁబడినవి. పైఁ జెప్పిన వివిధ కవితాప్రకారమును పరిశీలించువారలకు వీరి కవితాధోరణి నిరంకుశమైనదనియు, విచిత్రంబనియును దోచక మానదు. కృతికర్తగారి యనుజన్ములును, ఎట్టియాపురమను రాజధానియందు వంశపరంపరాగతమైన యలంకారశాస్త్ర పరీక్షాధికారము నిప్పటికిని వహించుచున్నవారునగు శ్రీమాన్, లక్ష్మీనారాయణ భట్టాచార్యులవారీ శతకమునకు వ్యాఖ్యానమును రచించిరి. ఇంకయు నీగ్రంథమునఁగల గుణవిశేషంబులను గ్రంథ పరిశీలకులగు బుధవర్యులు గమనించెదరు గాక యని విస్తరభీతిచే విరమించితి.

పై గ్రంథము కేవల సంస్కృతభాషామయమగుటచేసి సర్వజనరంజకంబుగ నుండదనిదలంచి శ్రీవైఖానస గ్రంథమాలాసంపాదకులప్రోత్సాహముచే సుబోధముగ ఆంధ్రటీకాతాత్పర్యముల విరచించి ఈగ్రంథమాల కొసంగినాఁడ. ఇందేమైన ప్రమాద జనితదోషములున్నచో గుణగ్రాహులగు ప్రాజ్ఞులు మన్నింపఁ బ్రార్థితులు.

ఇట్లు, విధేయుఁడు,

☞ ఉ- చ- శ్రీనివాస భట్టాచార్యులు,

కార్యదర్శి.

శ్రీ ర స్తు.

శ్రీ శ్రీనివాస పరబ్రహ్మణేనమః.

శ్రీమద్వైఖానస మహాదేశికేన్ద్రాయనమః.

శ్రీ రామభద్ర స్తుతి శతక

ప్రా ర మ్భః.

శ్రీనివాసాయ కస్మైచిత్పురుషాయ మహాత్మనే
ఉత్తమాఙ్గోపరి న్యస్తః కరద్వయకృతోఽఞ్జలిః. ౧

వ్యాఖ్యానం.

నత్వాఽఽఞ్జనేయమనిశం మమ చాగ్రజస్య
పాదౌ గురోః శ్రుతకవేరథ తత్కృతస్య।
శ్రీరామభద్రశతకస్య కరోమి టీకాం
దేవస్య తస్య కృపయైవ దయాకరస్య॥

అథ తత్రభవాన్ సున్దరరాజనామా కవిః శ్రీరామభద్రస్తుతిశతకమారభమాణస్తస్యావిరోధపరిసమాప్త్యర్థం స్వేష్టదేవతాం ప్రణమతి. శ్రీనివాసాయేతి॥ శ్రీనివాసాయ=లక్ష్మీనివాసభూతాయ, మహాత్మనే, కస్మైచిత్=వాఙ్మనసయోరగోచరాయ, పురుషాయ, శ్రీమన్నారాయణాయేత్యర్థః, కరద్వయకృతోఽఞ్జలిః, ఉత్తమాఙ్గోపరి న్యస్తః=శిరసోపరి నిక్షిప్తః. వృత్తమనుష్టుప్. ౧

టీక.

శ్రీమచ్ఛోభనశైలశేఖర మహాం లక్ష్మీనృసింహాం వరం
సాష్టాఙ్గం ప్రణిపత్య తం విఖనసాచార్యం గురూణాం గురుమ్।
శ్రీమత్సున్దరరాజదేశికవరం చాద్యాన్ధ్రభాషామయీం
వక్ష్యే తత్కృతరామభద్రశతకవ్యాఖ్యాం సతాం ప్రీతయే॥

శ్రీనివాసాయ=లక్ష్మికి స్థానభూతుఁడును, మహాత్మనే=గొప్పస్వరూపముగలవాఁడును, కస్మై చిత్=ఒకానొకఁడైన—ఇట్టివాఁడట్టివాఁడని నిర్ణయింప వీలుగానట్టియనుట, పురుషాయ=పురుషునికొఱకు—శ్రీమన్నారాయణునికొఱకు అని యర్థము, కర ద్వయ కృతః=పాణిద్వంద్వముచేఁ జేయబడిన, అఞ్జలిః=దోసిలి, (మయా=నాచేత) ఉత్తమాంగోపరి=శిరస్సుపైని, న్యస్తః=ఉంచబడెను. ౧

తా త్ప ర్య ము.

స్పష్టము. ౧

శ్లో. అలం చిత్తానురాగేణ స్వలంకృతమృగీదృశామ్
అనుస్మర మహాత్మానం మనువంశోద్భవం హరిమ్. ౨

వ్యా. హేచిత్త, స్వలంకృతమృగీదృశాం=సుష్ఠుయథాతథా ప్రసాధితకురంగినయనానాం.అనురాగేణ=ఇచ్ఛయా, అలఁ=పర్యాప్తం, అల్పసుఖత్వాదితిభావః, తర్హి కింకరణీయ మిత్యతఆహ, మహాత్మానం, మనోస్త న్నామకస్యరాజ్ఞః, వంశే,ఉద్భవఁ=దుష్టశిక్షణ శిష్టరక్షణార్థ ముత్పన్నఁ, హరిం, శ్రీరామమిత్యర్థః, అనుస్మర, అత్ర కాకే కృగనద్విషయకరతిభావకస్య మృగీదృశా మనురాగనివృత్తిరూపనిర్వేదోఽఙ్గం, అతః ప్రేయోఽలంకారః. ౨

టీక. హేచిత్త=ఓమనసా, స్వలంకృత మృగీ దృశాఁ=బాగుగా (భూషణవస్త్ర గంధమాల్యాదులచే) నలంకరింపబడినట్టి,లేడికన్నులవంటి కన్నులుగల స్త్రీలయొక్క—స్త్రీలయందనుట, అనురాగేణ=ఆసక్తిచేత, అలఁ=చాలును—అల్పసుఖమునిచ్చునదగుటచే ననురాగమును వదలు మనిభావము, (ఇక నేమిచేయవలయుననన) మహాత్మానఁ=మహాత్ముఁడైనట్టియు, మనువంశోద్భవఁ= (వైవస్వతుఁడను) మనువుయొక్క కులమునం దవతరించిన, హరిఁ=శ్రీమహావిష్ణుని—శ్రీరాముననుట, అనుస్మర=తలఁచుమా, సకలమంగళములకొఱకని అధ్యాహార్యము. ౨

తా. ఓమనసా, మిక్కిలిచక్కగ నలంకారములను చేసికొనిన చంచలాక్షుల యందలి ప్రేమను విడనాడి దుష్టశిక్షణ శిష్టరక్షణములకై మనువంశమం దవతరించిన శ్రీరామ చంద్రరూపియగు శ్రీమహావిష్ణువును ధ్యానింపుము. ౨

శ్లో. సిన్దూరరేఖాఞ్చిత ముత్పలాక్ష్యా
స్తన్వం దూరత శ్చిత్త నివర్త్య వక్త్రమ్

వేదాన్తవేద్యం రఘునన్దనస్య
పాదారవిన్దం శరణం భజస్వ. 3

వ్యా. సిన్దూరేతి, హేచిత్త సిందూరస్య రేఖయా అఙ్కితం=అఙ్కితం ఉత్పలాక్ష్యాః=నీలసరోజనేత్రాయాః, వక్త్రం=ముఖం, దూరతో నివర్తస్య, వేదాన్తైః=ఉపనిషదా, వేద్యం=జ్ఞాతవ్యం, రఘునన్దనస్య, పాదారవిన్దం, శరణం=రక్షకం, భజస్వ,అలంకారః పూర్వవత్, ఇంద్రవజ్రావృత్తం. 3

టీక. హేచిత్త=ఓమ్నాదయమా,త్వం=నీవు,సిందూరరేఖాంచితమ్=(తిలకము పెండ్లగు) ర.జకద్రవ్యములయొక్క రేఖచేత నొప్పుచున్న, ఉత్పలాక్ష్యాః=నల్లకలువరేకులవంటి కన్నులుగల (ప్రియురాలియొక్క) వక్త్రం=ముఖమును, దూరతః=దూరముగా—ఎప్పటికి తలంపునకు రాకయుండునట్లుగా నని, నివర్తస్య=మరల్చి, వేదాంతవేద్యమ్=ఉపనిషత్తులచే తెలియఁదగిన, రఘు నందనస్య=రఘువంశపు రాజులను సంతోషపెట్టునట్టి శ్రీరామమూర్తియొక్క, పాదారవిందమ్=తామరపువ్వువంటి పాదమును, శరణం=కాపాడుదానినిగా, భజస్వ=సేవింపుము. 3

తా. ఓచిత్తమా, సిందూరరేఖచే నొప్పుచున్న కలువకంటి మొగమును స్మరణకు రాకుండునట్లు పూర్తిగవదలి వేదాంతములయందు చెప్పఁబడిన శ్రీరామపదకమలమును గతియని నమ్మి భజింపుము. 3

శ్లో. ఇచ్ఛాం జహీహి స్వయమద్య చేత
స్సుచ్ఛాయసుభ్రూభ్రుకుటీవిలాసే.
సమ్యగ్దిదృక్షస్వ రఘూత్తమస్య
రమ్యం ధనుః పాణితలే నిషణ్ణమ్. ౪

వ్యా. ఇచ్ఛామితి, హేచేతః, అద్య, సుచ్ఛాయా=శోభనకాంతిః, యా, సుభ్రువాం=యోషితాం, భ్రుకుటీ, తస్యాః విలాసే=శోభాయాం, స్వయం=స్వయమేవ (పరప్రేరణాంవినా) ఇచ్ఛాం జహీహి=త్యజ, తర్హి కుత్రేచ్ఛా కర్తవ్యేత్యత ఆహ, సమ్యగితి, రఘూత్తమస్య, పాణితలే,నిషణ్ణం=స్థితం, రమ్యం ధనుః, సమ్యక్=సాధు,దిదృక్షస్వ=ద్రష్టుమిచ్ఛ, స్త్రీణాం భ్రుకుట్యాః ధనుషశ్చ సాదృశ్యాదితిభావః, వృత్తం పూర్వవత్. ౪

టీక. హేచేతః=ఓమానసమా, అద్య=ఇపుడు, సుచ్ఛాయ...విలాసే సుచ్ఛాయ=మంచికాంతిగల, సుభ్రూః=మంచి కనుబొమలుగల స్త్రీలయొక్క, భ్రుకుటీ=బొమముడి

యొక్క, విలాసే=విలాసమునందు, స్వయం=నీయంతట నే—ఇతరుల యుపదేశము లేకయే యనుట, ఇచ్ఛాం=కోరికను, జహీహి=వదలుము. (కోరికను దేనియందుంచవలయుననగా) రఘూత్తమస్య=శ్రీరామునియొక్క, పాణితలే=హస్తప్రదేశమున, నివష్టం=ఉండిన, రమ్యం=సొగసైన, ధనుః=విల్లును, సమ్యక్=లెస్సగా, దిదృక్షస్వ=చూడఁగోరుము. ౪

తా. ఓ హృదయమా, మంచికాంతిగల స్త్రీలబొమముడియొక్క శోభయందు స్వయముగానే కోరికను విడచి వేవేగ శ్రీరామహస్తతలమునఁ బ్రకాశించుచున్న యందమైనవిల్లును లెస్సగాఁ జూడఁగోరుము. (స్త్రీల కనుబొమలకును ధనుస్సులకును సామ్యముచే నిట్లు చెప్పఁబడినది.) ౪

శ్లో. నితంబినీనాం నయనాభిలాషై
ర్గతం బతాహో బహు హాయనం మే
పాణౌ రఘూణాం ప్రవరస్య దీవ్య
ద్బాణావలోకేచ్ఛు రితః పరం స్యామ్. ౫

వ్యా. నితంబినీనామితి॥ మే, బహు, హాయనం=సంవత్సరః, నితంబినీనాం=కామినీనాం, నయనేషు, యే అభిలాషాః తైర్గతం, బతాహో ఇతి ఖేదే, ఇతః పరం=ఇతఉపరివా, రఘూణాం ప్రవరస్య=శ్రీరామస్య, పాణౌ,దీవ్యతాం=ప్రకాశమానానాం, బాణానాం, అవలోకే=వీక్షణే ఇచ్ఛుః, స్యాం=భవేయం: స్త్రీలోచనానాం బాణానాంచ సదృశత్వాదితిభావః, వృత్తముపజాతిః. ౫

టీక. మే=నాయొక్క, (జన్మమొదలుకొని) బహు=ఎక్కువైన, హాయనం=సంవత్సరము—పెక్కుసంవత్సరము లనుట, నితంబినీనాం=స్త్రీలయొక్క, నయనాభిలాషైః=చూపులయందలి కోర్కులచే, గతం=గడచినది. బతాహో=ఎంతకష్టము. పుట్టుక మొదలు నేటివరకు కాలమంతయు దుర్విషయాసక్తిచే వ్యర్థమైనది గనుక దుఃఖము సంభవించెననుట. ఇతః పరం=ఇక ముందయినను, రఘూణాం=రఘువంశపురాజులలో, ప్రవరస్య=శ్రేష్ఠుడగు శ్రీరామునియొక్క, పాణౌ=హస్తమునందు, దీవ్యద్బాణావలోకేచ్ఛుః—దీవ్యత్=ప్రకాశించుచున్నట్టి, బాణ=బాణములనే, అవలోక=చూచుటయందు, ఇచ్ఛుః=కోరికగలవాడను, స్యాం=అగుదునుగాక. ఆడువాండ్ర కన్నులకును బాణములకును సామ్యముకలదని భావము. ౫

తా. నాయొక్క బాల్యభాగము స్త్రీలచూపులయందైన కోరికలచే నిరర్థకముగా గడచినది. అయ్యో ఇక ముందైనను శ్రీరామపాణితలమున రాజిలుచున్న బాణములను చూచుటయందు కోరికలచే కాలమును సార్థకముగఁ జేసికొందును. ౫

శ్లో. పిపాసయాఽలం సురతాన్తరేషు
త్రపావతీనాం దశనామ్బరస్య
పిపాస నామామృత మేవ జిహ్వే
కృపానిధే శ్శ్రీరఘునాయకస్య. ౬

వ్యా. పిపాసయేతి॥ హేజిహ్వే, త్రపావతీనాం=లజ్జితానాం. స్త్రీణాం, సురతాంతరేషు=రతిమధ్యేషు, దశనాంబరస్య=అధరస్య, పిపాసయా=పాతుమిచ్ఛయా, అలం=పర్యాప్తం, తర్హికింపేయమిత్యతఆహ, కృపానిధేః, శ్రీరఘునాయకస్య, నామైవ అమృతం, తదేవ, పిపాస=పాతుమిచ్ఛ: ఉపేన్ద్రవజ్రావృత్తం. ౬

టీక. హేజిహ్వే=ఓ నాలుకా. త్రపావతీనాం=సిగ్గుగల స్త్రీలయొక్క—ముగ్ధత్వముచేత ననిభావము. సురతాన్తరేషు=రతి మధ్యకాలములయందు, దశనాంబరస్య=అధరముయొక్క—అధరామృతముయొక్క యని యర్థము. పిపాసయా=త్రాగుటకొఱకైన కోరికచే, అలం=చాలును. స్త్రీల యధరామృతపానము తుచ్ఛసుఖమునిచ్చునదగుటచే వదలుమనిభావము. (అయితే యిక దేనిని త్రాగవలయుననగా) కృపానిధేః=దయకాటపట్టయిన, శ్రీరఘునాయకస్య=శ్రీ రామచంద్రునియొక్క, నామామృతమేవ=నామమనెడి యమృతమునే—జరామరణములఁ బోగొట్టునదగుటచే నమృతముగా నామము చెప్పబడెను. పిపాస=పానముఁజేయఁగోరుము. ౬

తా. ఓ నాలుకా. ముగ్ధాంగనాసతులయందు కెమ్మోవియందుగల మధుర రసమును పానముచేయుటయందు కోరికనువదలి యపారదయారస పరిపూర్ణుడగు శ్రీ రామచంద్రుని నామామృతమునే గ్రోలుము. ౬

శ్లో. మన్దస్మితాభాఽనుభవాఽఽశయాఽలం
కున్దద్విజానా మిహ సున్దరీణాం
పదారవిన్దస్య నఖాంశుజాలే
సదా ముదం దాశరథే ర్విధేహి. ౭

వ్యా. మందస్మితేతి॥ ఇహ=భూమౌ, కుందద్విజానాం=కుందకుట్మలసదృశదంతానాం, సుందరీణాం, మందస్మితస్య యా ఆభా=శోభా, తస్యాః అనుభవే, ఆశయా=ఇచ్ఛయా, అలం, దాశరథేః, పదారవిందస్య, నఖాంశుజాలే, సదా, ముదం, విధేహి=కురు, నఖకాంతి కుందకుసుమయోస్సదృశత్వాదితిభావః, ఇంద్రవజ్రావృత్తం. ౭

టీక. (హే చిత్త=ఓచిత్తమా) ఇహ=ఇచ్చట—ఈలోకమునందనుట. కుందద్విజానాం=మొల్లమొగ్గలవంటి దంతములుగల, సుందరీణాం=అందకత్తెలయొక్క, మంద... ఆశయా, మందస్మిత=చిఱునగవుయొక్క, ఆభా=కాంతిని, అనుభవ=అనుభవించుటయందు, ఆశయా=కోరికచేత, అలం=చాలును, కోరికను వదలుమనుట. (ఇక దేనియనుభవమునందు సంతోషించవలయుననగా) దాశరథేః=శ్రీరామునియొక్క, పదారవిందస్య=చరణకమలముయొక్క, నఖాంశుజాలే-నఖ=గోళ్ళయొక్క, అంశు=కిరణములయొక్క—కాంతులయొక్కయనుట, జాలే=గుంపునందు, సదా=ఎల్లప్పుడును, ముదం=సంతోషమును, విధేహి=చేయుము-పొందుమనుట, మొల్లమొగ్గలకును నఖకాంతులకును సామ్యముండుటవలన యని భావము. ౬

తా. ఓచిత్తమా. స్త్రీలయొక్క మొల్లమొగ్గలవలె తెల్లనగు చిఱునగవునందు సంతసింపక దశరథనందను పద నఖకాంతియందు మిక్కిలి సంతోషమును పొందుము. ౬

శ్లో. కాంతే గుణైర్మే సదృశో నహీతి
స్వాంతే విధేహీతి చ మాప్రలాపీః
స్వామిన్ దురాత్మాఽహమిహాస్మి సీతా
కామిన్ ప్రభో పాహి సదేతి శంస. ౭

వ్యా. కాంతేతి, హే కాంతే=ప్రేయసి, గుణైః=సౌందర్యాదిభిః, మే సదృశః, నహి=నాస్తిఖలు, ఇతి, స్వాంతే=మనసి, తథేతి శేషః, విధేహి=చింతయేత్యర్థః, ఇతిచ, మాప్రలాపీః=ప్రలాపంమాకురు, తర్హికిం విధేయమిత్యత్రాహ, ఇహ=భూమౌ, అహం, దురాత్మాఽస్మి, అతః, స్వామిన్-సీతాకామిన్, ప్రభో, సదా, పాహి=రక్ష, ఇతి, శంస=వద, వృత్తంపూర్వవత్. ౭

టీక. హే కాంతే=ఓప్రియురాలా, గుణైః=సౌందర్యాదిగుణములచేత, మే=నాకు, సదృశః=సమానుడు-నాయందుండు గుణములన్నియుంగలవాడనుట. నహి=(మరియొకడు) లేడుకదా, ఇతి=ఇట్లని (తగ=నీయొక్క) స్వాంతే=మనస్సున, విధేహి=తలంచుకొనుము-తెలిసికొనుమనుట. ఇతిచ=ఇట్లనియును, మాప్రలాపీః=వదరకుము. కామాంధకారముచే మూఢులగువారిత లోకమునం బొందందగిన తుచ్ఛసుఖమునుమాత్రము తెలిసికొనినవారలై తమభర్తలనుకొని యాడుట ప్రసిద్ధము. ఇట్లు పలుకుటచే వాగింద్రియము నిరర్థకమగుచున్నది. (సార్థక మెట్లగుననంటివేని) సీతాకామిన్=సీతాపతివయినట్టియు, స్వామిన్=రక్షకుడవైనట్టి, హే ప్రభో-ఓ మహాప్రభూ, ఇహ=ఇక్కడ-చరాచర భూతజాలమందనుట, అహం=నేను, దురాత్మా=చెడుమనస్సుగలదానను, మనస్సుచే కొలుమాలినదాన.

యముల నెల్లపుడు ననుభవింప తలచుదాననసుట, అస్మి=అయితిని (అతః=అందువలన) సదా=ఎల్లపుడు (త్వం=నీవు, మాం=నన్ను) పాహి=రక్షించుము, ఇతి=ఇట్లు శంస=కొని యాడుము. ౮

తా. ఓ హృదయేశ్వరీ. నీవు నేటివరకు కామాంధకారముచేతఁ గప్పబడిన జ్ఞానముగలదాననగుటచే నిహలోక సౌఖ్యమునే నిత్యమునుగ నమ్మి నన్ను గురించి "ఓ ప్రియుఁడా సకల సద్గుణములకు నీవేయాటపట్టయితివి. నీకంటె నధికు డీప్రపంచమున గానంబడ"డని పలుమారులు కొనియాడుచుంటివి. ఇట్లు పల్కుటవలనఁ బ్రయోజనమేమియులేదు. గాన నికమీద నిట్టి రిత్తమాటలవదలి సర్వజ్ఞుడును, సర్వేశ్వరుడును, దయాసముద్రుడు నగు శ్రీసీతాకాంతుని సన్నిధింజేరి ఓ మహాప్రభూ? దుష్టురాలనైన నా యపరాధములనెల్ల పరిశీలింపక నీయపార కృపారసముచే నన్నీ సంసారార్ణవము నుండి దాటించుమని ప్రార్థింపుము. ఇట్లుచేసితివేని నీవాగింద్రియము సార్థకమగును. ౮

శ్లో. దినాని నీతాని మృగేక్షణానాం
స్తనాశయా కంచుకముక్తియత్నైః
అజ్ఞానభారావృతి మద్య భక్త్యా
జిజ్ఞాసు రాసే రఘువీరపాదౌ. ౯

వ్యా. దినానీతి॥ మృగేక్షణానాం, స్తనాశయా, కంచుకస్య-ముక్తి=మోచనేవిషయే-యత్నైః, దినాని, నీతాని, అద్య, అజ్ఞానభారేణ-యా-అవృతిః=పిధానం-తాం, భక్త్యా, రఘువీరపాదౌ, జిజ్ఞాసుః=జ్ఞాతుమిచ్ఛుః, ఆసే=అస్మి, అహమితి శేషః, ఉపజాతిః. ౯

టీక. మృగేక్షణానాం=లేడిచూపులవంటి చూపులుగల పడతులయొక్క, స్తనాశయా=స్తనములయందు కోరికచేత-ఇది కారణము, కంచుక...యత్నైః, కంచుక=రవికలయొక్క, ముక్తి=విచ్చుటవిషయమై-రవికె ముళ్ళనూడదీయుటను గురించి యనుటఁ, యత్నైః=ప్రయత్నములచేత, దినాని=రోజులు, నీతాని=వెళ్ళఁదీయఁబడినవి, వ్యర్థముగాననిభావము. (రోజుల నికమీద నెట్లు సార్థకములుగ జేయుదుననగా) అద్య=ఇపుడు-నేంటినేయనుట అజ్ఞానభారావృతిం, అజ్ఞాన=తెలివిలేమియొక్క, భార=అతిశయముచేత-మితిలేని యజ్ఞానముచేతననుట, (కలిగిన) ఆవృతిం=మూతను-ఆవరణమునసుట, * తేజస్సుగల దీపము మొదలగు ప్రకాశవస్తువులు పొగ మొదలైన యావరణములలోనై యుండగా తమనుగాని యితరవస్తువులనుగాని యెట్లు ప్రకాశింపజేయనేరవో స్వయం ప్రకాశమైన జీవాత్మయును తెలివిలేమిచే నట్లే స్వస్వరూపమును పరస్వరూపమును ఉపా

* ధూమేనావ్రియతే వహ్ని ర్యథాఽఽదర్శో మలేనచ। యథోల్బేనావృతో గర్భ స్తథా తేనేదమావృతం॥ అని భగవద్గీతావచనము.

యస్వరూపమును ఫలస్వరూపమును విరోధిస్వరూపమును గుర్తెరుఁగఁజాలదని రహస్యము, భక్త్యా=బద్ధలుచేసి-స్వరూపము తెలియఁడ నశింపఁజేసి యని యర్థము, రఘువీరపాద=శ్రీరామచంద్రునియొక్క యడుగులను, జిజ్ఞాసుః=తెలియఁగోరినవాఁడను. (సకలదుఃఖములఁ బోఁగొట్టి పరమనిశ్రేయసము నొసంగునది గావున శరణమునొందఁ దలంచినవాడను) ఆసే=అగుచున్నాను. ౯

తా. నావయసులోఁ బాలదినములు జ్ఞానహీనతవలన చపలాక్షులయొక్క చన్గవయందలి కోరికచే, రవికముడులవిప్పు ప్రయత్నములతోఁ గడచినవి. ఇప్పుడైనను నిర్మలమైన తెలివిని సంపాదించి శ్రీరామపాదారవిందముల ధ్యానించుచు కాలమును సఫలముఁజేసికొందును. ౯

శ్లో॥ కురంగనేత్రా కుచకుంభయుగ్మ
మాలింగ్య నీత స్సమయో భుజాభ్యాం
ఇతః పరం వా సఫలో స్తు కాలో
హృదా రఘుశ్రేష్ఠపదోపగూహైః. ౧౦

వ్యా. కురంగనేత్రేతి, ఉపగూహైః=ఆలింగనైః, అన్యత్సుగమం, శ్రీరామచరణకమలమేవ సదా ధ్యేయమితిభావః, వృత్తం పూర్వవత్. ౧౦

టీక. (మయా=నాచేత) ఇదికర్త. భుజాభ్యాం=బాహువులచేత, కురంగ.... యుగ్మం-కురంగనేత్రా=చంచలాక్షులయొక్క, కుచకుంభ=కుంభములవంటి కుచములయొక్క, యుగ్మం=ద్వంద్వమును—రెండు స్తనముల ననుట, ఆలింగ్య=కౌఁగలించి, సమయః=కాలము (ఇంతవరకు వ్యర్థముగా) నీతః=గడుపఁబడినది. ఇతఃపరంవా=ఇకమీదనైనను, హృదా=మనస్సుచేత, (చేయఁదగిన) రఘుశ్రేష్ఠపదోపగూహైః-రఘుశ్రేష్ఠ=శ్రీరామునియొక్క, పద=అడుగులయొక్క, ఉపగూహైః=కౌగిలింతలచే-ధ్యానములచేత ననుట, కాలః=కాలము, సఫలః=సార్థకమైనది, అస్తు=అవుగాక. ఆలింగనధ్యానముల కుపయుక్తమగునటుల హృదయశబ్దము ప్రయోగించబడెనని తెలియఁదగును. ౧౦

తా. నేనింతవఱకు చపలనేత్రలగు స్త్రీల గొప్పదైన చన్గవను కౌగిలించుచునే కాలమును నిరర్థకముగ గడపితిని. ఇక ముందైనను హృదయమున శ్రీరామపాదారవిందముల ధ్యానించుచు కాలమును సఫలముగా వెళ్ళఁబుచ్చెదను. ౧౦

శ్లో. విత్తానురాగా ద్ధనికావలిప్త
చిత్తానుసారేణ గతో హి కాలః

వీక్షామహే ఽద్య శ్రితరక్షణైక
దీక్షాజుషం రాఘవ మాత్మబన్ధుమ్. ౧౧

వ్యా. విత్తేతి॥ ధనికానాం, యదవలిప్తం=గర్వితం-చిత్తం-తస్య-అనుసారేణ=అనుసృత్య, అస్యత్సుగమం. ఇన్ద్రవజ్రావృత్తం. ౧౧

టీక. (నః=మాయొక్క) కాలః=కాలము, విత్తానురాగాత్=ధనమందలి ప్రేమచే-ధనాశచేననుట, ధనిక....సారేణ—ధనిక=ధనవంతులయొక్క, అవలిప్త=గర్వితమైన-ధనమదాంధతచేత ననిభావము. చిత్త=చిత్తముయొక్క, అనుసారేణ=అనుసరించుటచేత—ధనికుని మెప్పుకై యతడెట్టి చెడ్డపనులఁజేయుమన్నను వానినంగీకరించి చేయుటచేత ననిభావము. గతో హి=వెళ్ళినదిగదా. అద్య=ఇప్పుడు, శ్రిత....జుషం—శ్రిత=ఆశ్రితులను, రక్షణ=రక్షించుటవిషయమై, ఏక=ముఖ్యమైన, దీక్షా=నియమము, జుషం=సేవించుచున్నట్టియు—"సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతిచ యాచతే । అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్వ్రతం మమ" యనునట్లు స్వాశ్రితరక్షణమున గొప్పనియమము కలవాడనుట. ఆత్మబంధుం=సకలజీవులకు హితమునుచేయునట్టి, రాఘవం=శ్రీరాముని, వీక్షామహే=చూచుచున్నాము. శ్రీరాముని యనుగ్రహమునకై యెదురుచూచుచున్నామనుట. ౧౧

తా. మేము ఇంతవరకు ధనమును సంపాదించవలయునను తలంపుగలవారమగుటచే ధనవంతులయొద్దకుఁబోయి వారి యనుగ్రహమునకై యెన్నెన్నో విధములఁ బొగడుచు వారెట్టి దుష్కార్యముల కనిపినను వానుదీయకఁ జేయుచు నేటివరకు వ్యర్థముగా కాలమును గడపితిమి. అయ్యో. మోసపోతిమి. ఇక ముందయినట్లుచేయక, సకలచేతనసముదాయరక్షణకై గొప్పనియమను వహించినదియు సర్వభూతహితకారియునైన శ్రీరాముని దయకు పాత్రులమగుటకై యెదురుచూచుచు కాలమును గడపెదము. ౧౧

శ్లో. నశ్చిన్తయ సర్వం జగ దల్పసారమ్
స్వం చాఘకర్త్రైకరతం విచిన్త్య
అహో హో విషీదన్నహ మద్య కిఞ్చి
న్మహో హో ధనుర్లక్ష్మ గతిం హ్యవైమి. ౧౨

వ్యా. నశ్చిన్తేతి, విషీదన్=దుఃఖితస్సన్, కిఞ్చిత్=అనిర్వచనీయం, మహః=తేజః, తత్వేనాధ్యవసితం రామమేవేత్యర్థః, గతిం, అవైమి=జానామి. అన్యత్ సుగమం, వృత్తముపజాతిః. ౧౨

త్వం, పాపహృదసి, అహంతు పాపకృత్, అస్మి, వ్యతిరేకాలంకారః, వృత్తం పూర్వవత్. ౧౪

టీక. హేరామ = ఓరామా, ఇహ = ఈలోకమున, సన్తః = సత్పురుషులు (రామపక్షమున) మనోహరైః = అందములైన, గుణైః = గుణములచేత—గుణములతో కూడియుండుటచేతననుట, రావణ...గా—రావణ = రావణునియొక్క, శిరః వక్షోజ = శిరోవక్షములవలన పుట్టిన—శిరోవక్షములను భేదించుటచే బయలుదేరినయనుట, రక్త = నెత్తురుగల—నెత్తురుతో తడిసినయనుట, గా = బాణముకలిగినట్టి, త్వయీవ = నీయందువలెనే, (స్వపక్షమున) మనో...గా—మనోహర = సుందరములైన, ఐరావణ = ఐరావతమను దిగ్గజముయొక్క, శిరః = శిరస్సులవంటి కుంభములవంటియనుట, వక్షోజ = స్తనములయందు, రక్త = ప్రేమగల, గా = దృష్టిగల-చూపుగలయనుట. మయి = నాయందు, (రా) తృణతాం = విల్లును, (స్వ) తృణతాం = తృణభావమును—తేలికదనమును, పశ్యంతి = చూచుచున్నారు. కింతు = ఇక (మనలకు భేదము) యేమన, త్వం = నీవు, పాపహృత్ = పాపమును హరించువాడవు, (అసి = అగుచున్నావు) (అహంతు = నేనైతే) పాపకృత్ = పాపములఁజేయువాడను, అస్మి = అగుచున్నాను. ౧౪

తా. ఓరామా. ఈలోకమున సజ్జనులు నీకును నాకును శబ్దశ్లేషచే నిట్లు సమానత్వముఁ జెప్పుచున్నారు. అదెట్లన నీవు మనోహరములైన గుణములతో కూడినవాడవు; మఱియు ఇతరులకు జయింప శక్యముగాని రావణుని శిరస్సును వక్షస్స్థలమును అమోఘబాణముచే భేదించి రక్తమును ప్రవహింపఁజేసినవాడవు. గొప్పవిల్లుఁదాల్చినవాడవు. నేనో, దిగ్గజముయొక్క కుంభములవలె, వర్తులములై, రమణీయములైన (స్త్రీల) కుచములనే యెల్లపు డతి ప్రేమచేఁజూచువాడను; గనుక నే మిక్కిలి చులకదనమును బొందుచున్నాను. అయినను మనకు భేదమేమనగా:— నీవు సకలచేతనుల పాపములఁ బోఁగొట్టువాడవు. నేనో సకలపాపములను జేయువాడను. ౧౪

శ్లో. శ్రీరామ మార్గణగణాం నిశితం పరేషు
ముఞ్చామి నిర్దయతయా త్వ మివా హ మత్ర
లోకైకరక్షకతయా త్వ మసి ప్రసిద్ధో
లోకాపకారకతయా ఽహ మహో ప్రతీతః. ౧౫

వ్యా. శ్రీరామేతి, హే శ్రీరామ, అత్ర = భూమౌ, త్వమివ, అహమపి, నిర్దయతయా, పరేషు = శత్రుషు, నిశితం = తీక్ష్ణం, మార్గణగణం = బాణసమూహం, (స్వపక్షే) నిశి = రాత్ర్యాం, తం-తుభ్యార్థమిత్యర్థః, మార్గణగణం = యాచకగణం "ని॥ కలమ్మమా

ర్గణశరాః" "మార్గణౌయాచకార్థినా" ఇత్యుభయత్రాప్యమరః, పరేషు = అన్యేషు, ముఞ్చామి, (తర్హికోభేదఇత్యతఆహ) త్వం, లోకైకరక్షకతయా, ప్రసిద్ధోఽసి, అహం తు, లోకాపకారకతయా, ప్రతీతోఽస్మి, అహో! వ్యతిరేకాలంకారః, వసన్తతిలకావృత్తం. ౧౫

టీక. హే శ్రీరామ = ఓ రామా, అత్ర = ఈభూమియందు, అహం = నేను, త్వమిశ = నీవలెనే, నిర్దయతయా = దయలేనివాడనగుటచే, (రామపక్షమున) పరేషు = శత్రువులయందు, నిశితం = వాడియైన, మార్గణగణం = బాణసమూహమును, (స్వపక్షమున) నిశి = రాత్రియందు, తం = ఆ—(ఆకొన్నట్టి) మార్గణగణం = యాచక సమూహమును, పరేషు = ఇతరులయందు, ముఞ్చామి = వదలుచున్నాను. అయితే భేదమేమనిన, త్వం = నీవు, లోకైకరక్షకతయా = లోకులను ముఖ్యముగా రక్షించువాడవగుటచే, ప్రసిద్ధః = వాసికెక్కినవాడవు, అసి = అగుచున్నావు. అహం తు = నేనైతే, లోకాపకారకతయా = లోకుల కపకారముచేయువాడ నగుటచే, ప్రతీకః = వాడుకగలవాడను, అస్మి = అగుచున్నాను. అహో = ఆశ్చర్యము. ౧౫

తా. ఓ శ్రీరామా. నీవు శత్రువర్గమునందు బాణపరంపరను దయలేక యెట్లువిడచుచున్నావో అట్లే నేనును రాత్రియందాకలిచే బాధనొందుచున్న బిచ్చగాండ్రను యితరులయిండ్లకు పొండని పంపుచున్నాను. ఇక మనలకు భేదమేమన లోకముల కుపకారివినీవు. అపకారిని నేను. ౧౫

శ్లో. సఞ్జీవతో నాథ పలాశవృత్త్యా
నిహన్మ్యహం పుణ్యజనాన్యథా త్వమ్
సర్వజ్ఞధర్మస్య కరోమి భఙ్గం
కిం తే సధర్మాఽహ ముపేక్షణీయః. ౧౬

వ్యా. సఞ్జీవతఇతి॥ హేనాథ, పలాశవృత్త్యా = రాక్షసవృత్త్యా, (పక్షాన్తరే) పర్ణాశనవృత్త్యా, సఞ్జీవతః, పుణ్యజనాన్ = రాక్షసాన్, (అన్యత్ర) సుకృతిజనాన్, త్వం, యథా, తథా, అహమపి, నిహన్మి, కించ, సర్వజ్ఞధర్మస్య = శివచాపస్య-సర్వవిదాం, సుకృతస్యచ, భఙ్గం = భంజనం (అన్యత్ర) విచ్ఛేదం, కరోమి, అతస్తే, సధర్మా = తుల్యధర్మోఽహం, ఉపేక్షణీయః కిం, నోపేక్షణీయ ఇత్యర్థః, శ్లేషమూలోపమా. వృత్తముపజాతిః. ౧౬

టీక. హేనాథ = ఓప్రభూ, (రా) పలాశవృత్త్యా = మాంసమును తినుటయనెడి వృత్తిచేత, సఞ్జీవతః = బ్రతుకుచున్నట్టి-జంతువులను బలాత్కారముగా జంపి తినునట్టి

యనుట, పుణ్యజనాన్ = రాక్షసులను "యాతుధానాః పుణ్యజనాః" అని యమరుడు. త్వం = నీవు, యథా = ఎట్లుగానో, (తథా = అట్లే) అహం = నేను, (స్వ) పలాశకృత్యై = ఆకులను తినుటచేత, సజ్జీవతః = బ్రతుకుచున్నట్టి పండి వానియంతటనే రాలినయాకులను తిని జీవించునట్టియనుట, పుణ్యజనాన్ = పుణ్యపురుషులను, నిహన్మి = చంపుచున్నాను, (రా) సర్వజ్ఞ ధర్మస్య-సర్వజ్ఞ = అన్నిటిని తెలిసిన శివునియొక్క, ధర్మస్య = విల్లుయొక్క, భఙ్గం = నాశమును (స్వ) సర్వజ్ఞ ధర్మస్య = అన్నివిషయముల నెఱిగిన సాధువులయొక్క సుకృతమునకు, భఙ్గం = హానిని, కరోమి = చేయుచున్నాను, (అతః = ఇందువలన-శబ్దములచేతమాత్రము నీపోలిక కలుగుటవలన సనిభావము) తే = నీకు, సధర్మా = సమాన ధర్మముకలవాడనగు, అహం = నేను, ఉపేక్షణీయః కిం? = ఊరకొనఁదగినవాడనా యేమి? కాననుట. కాపాడఁదగినవాడనే యనిభావము. ౧౭

తా. ఓశ్రీరామా. అర్థముచే నీకు నేను సమానుడఁగాకున్నను శబ్దములచే తుల్యుడనగుచున్నాను గనుక నన్ను నీవు రక్షించుట యావశ్యకము. (శబ్ద సాధర్మ్య మెట్లనగా) నీవు తమ యాహారమునకై సర్వభూతములనుఁ జంపు క్రూరులగు రక్కసులఁ దున్మాడితివి. మహాపరాక్రమముచే శివునివిల్లు విఱచితివి. నేను అరణ్యమున తపమాచరింపుచు రాలినయాకులనుతిని బ్రతుకుచున్న పుణ్యాత్ములను హింసించితిని. వారి మంచికార్యములకు విఘ్నములఁజేసితిని. నీతో నిట్లు (శబ్దమాత్రముచే) సమాన ధర్మముగలవాడనగుచున్న నన్ను నీవు తప్పక రక్షింపవలయును. ౧౭

శ్లో. రామాత్ర తపం పావనభూమి మేత్య
చరామి కాన్తాం త్వ మివా ప్తుకామః
సస్నేహ ఆసీచ్చ మహాంజనే యః
ప్రీత్యై కథం మాం స్వగుణాం జహాసి. ౧౮

వ్యా. రామేతి॥ హేరామ, అత్ర = భూమౌ, త్వమివ, కాన్తాం సీతామిత్యర్థః, అప్తుకామస్సన్, పావనభూమిం = తన్నామక ప్రదేశం, ఏత్య (స్వపక్షే) అత్రపం = అలజ్జం యథాతథా, పావనభూమి మేత్య, కాన్తాం = కామపి వనితాం, అప్తుకామ, శ్చరామి, మహాంశ్చాసౌ అంజనేయశ్చ మహాంజనేయః, ప్రీత్యై, సస్నేహః, ఆసీత్, తవేతి శేషః, (అన్యత్ర) మహాన్, యః-స్నేహః-జనే-ప్రీత్యై, భవతీతి శేషః,స తాదృశ స్నేహశ్చ-ఆసీత్-తస్మాత్, స్వస్య-గుణ ఇవ-గుణో యస్య-తం-స్వగుణం, మాం, కథం, జహాసి = త్యజసి, అలంకారః పూర్వవత్, వృత్తం పూర్వవత్. ౧౮

టీక. హేరామ=ఓరామా, అత్ర=ఈ పృథివియందు, (అహం=నేను) త్వమివ=నీవలెనే, (రా) కాన్తాం=భార్యను-సీతాదేవినటుట, అప్తకామస్సన్=పొందఁదలఁచిన వాఁడనగుచు రావణునిచే యపహరింపఁబడిన దగుటవలన యనిభావము, పమ్పావన భూమిం="పమ్పా" అనేసరోవర ప్రాంతమందలి యడవిప్రదేశమును, ఏత్య=పొంది, (స్వ) అత్రపం=(యథాతథా) సిగ్గులేకుండునట్లుగా-తిరమాలిన పనిఁజేయుచుంటచేత ననిభావము, పావనభూమిం=పుణ్యక్షేత్రమును, (తీర్థయాత్రా ఉపదేశముచే) ఏత్య=పొంది (తత్ర=అచ్చట) కాన్తాం=(ఏదోయొక) వనితను, జారిణినటుట, అప్తకామః=పొందఁదలఁచినవాఁడనై-భోగింపఁదలఁచినవాఁడనై యనుట, భ్రమామి=తిరుగుచున్నాను, (రా) మహాన్ జేయః=(గుణములచే) గొప్పవాఁడైన యాంజనేయుఁడు, ప్రీత్యై=సంతసముకొరకు-సీతను వెదకుట మొదలగుపనులచేత ననిభావము, (తవ=నీకు) సస్నేహః=స్నేహముగలవాఁడు, ఆసీత్=ఆయెను, (స్వ) జనే=జనమునందు-నాచే కోరబడిన వనిత యందనుట, మహాన్=గొప్పదైన, యః=ఏ, స్నేహః=చెలిమి, ప్రీత్యై=సన్తోషముకొరకు-తనకామము సఫలమగుటకు హేతువగుటచేత ననిభావము, (భవతి=అగుచున్నదో) సః=అ, స్నేహశ్చ=స్నేహమును, ఆసీత్=ఆయెను, తస్మాత్=ఈశబ్ద సాధర్మ్యమువలన, త్వగుణం=నీగుణములవంటి గుణములుకల, మాం=నన్ను, కథం=ఎట్లు జహాసి=విడుచుచున్నావు. నన్నిందుచేత రక్షించవలెనట. ౧౭

తా. ఓరామా. ఈలోకమున నీవు,రావణునిచే యపహరించబడిన సీతను పొందుటకై పమ్పాసరోవర ప్రాన్తప్రదేశమున సంచరించుచుండ, సకల సద్గుణముల కాటపట్టగు హనుమంతుఁడు నీతో స్నేహముఁజేసి దూతకృత్యముచే సంతోషముఁ గలిగించెను. నేనో చెడ్డపనులఁజేయుటయందు ప్రేమచే సిగ్గువదలి తీర్థయాత్రయను మిషచే పుణ్యక్షేత్రములకుఁబోయి యచటఁగూడ నొకానొక స్త్రీనివశపఱచుకొని సుఖింపఁదలఁచి తిరుగుచుండగా నాచేఁ గోరబడిన యాకాన్త నాతో మిక్కిలి స్నేహముఁజేసి యానందముఁ గలిగించినది. ఇట్లు నీతో (శబ్దసాధర్మ్యముచే) సమానుఁడనైన నన్ను విడువఁగూడదు. ౧౭

శ్లో. పృథ్వీ భూ ఘనరాగితా ఽకృతవతీ స్వామిన్ రఘూణాం పతే
కం కం వా నర మభ్యుపేయు మిహ మే శ్రీమన్ యథా తే పురా
చక్రే చాపి జలప్రభో రధిగతిం నాథ ప్రతీక్ష్య స్థితిం
త్వత్సాదృశ్య ముపేయివా నహ మితి జ్ఞాత్వా దయేథా మమ. ౧౮

వ్యా. పృథ్వీతి॥ హేస్వామిన్, రఘూణాం పతే, శ్రీమన్, తే, పృథ్వీభువి=జానక్యాం-యా ఘనరాగితా-(ప్రీతి),కం కం=గృధ్రం-జటాయు మిత్యర్థః,వానరం=

సుగ్రీవం, అభ్యుపేయం=అభి ముఖ్యేనప్రాప్యం, కృతవతీ, కించ జలప్రభోః=సముద్ర రాజస్య, అధిగతిం=అభ్యాగమనం, ప్రతీక్ష్య స్థితించ, సాగరతీర ఇతి శేషః, పురా, యథా చక్రే, తథా, మే, పృథ్వీ=మహతీ, భూ ఘనరాగితా=క్షేత్రానురాగః, కం-కం-వా-ఇతి భిన్నంపదం, నరం అభ్యుపేయం=అభిగమ్యం, అకృతవతీ? సర్వానపిన రాన్ అభ్యుపేయాన్ కృతవతీ త్యర్థః, కించ-జలప్రభోః=జడప్రభోః-డలయోరభేదః, అధిగతిం-ప్రతీక్ష్యస్థితించ-చక్రే, ఏవమహం-త్వత్సాదృశ్యం ప్రాప్తవా నితిజ్ఞాత్వా-మమ-దయోధాః-దయాంబుధ-అలంకారః పూర్వవత్-శార్దూల విక్రీడితం. ౧౮

టీక. శ్రీమన్=భాగ్యవంతుడును, రఘూణాం పతే=రఘువంశజులగు రాజులకు పతియైనగు, హేస్వామిన్=ఓ సర్వలోకప్రభూ, ఇహ=ఈలోకమున, తే=నీకు పృథ్వీ...రాగితా-పృథ్వీభూ=సీతాదేవియందు, (నీకుగల) ఘనరాగితా=గొప్పదియగు ప్రేమ, కంకం=గద్దను, (జటాయువును) వానరం=కోతిని, (సుగ్రీవుని) అభ్యుపేయం=ఎదుర్కొని పొందఁదగినవారలనుగా, సీతజాడను తెలియుటకై గద్దను సీతను వెదకించుటకై కోతిని యెదుర్కొని గౌరవించదగినవారలనుగానగుట, కృతవతీ=చేసెనో, (కించ=మఱియు) జడప్రభోః=సముద్రునియొక్క, అధిగతిం=యెదుర్కొనుటను, ప్రతీక్ష్య=(అనుగ్రహమునకై) యెదురుచూచి, స్థితిం=నిలుచుటను, పురా=పూర్వకాలమున, యథా=ఎట్లు, చక్రే=చేసెనో, తథా=అట్లు, మే=నాకు, పృథ్వీ=గొప్పదైన భూఘనరాగితా—భూ=భూమియందైన, ఘన=గొప్పదియగు, రాగితా=ఆశ, కం-కం-వా=ఏయే, నరం=మనుష్యుని, (ఎట్టినీచగుణులవానినైన) అభ్యుపేయం=యెదుర్కొని పొందఁదగినవానినిగా, అకృతవతీ=చేయలేదు—అందఱి నెదుర్కొనదగినవారలనుగా చేసినదేయనుట, (కించ=మఱియు) జడప్రభోః=మందుడగు రాజుయొక్క, అధిగతిం=యెదుర్కొనుటను, ప్రతీక్ష్య=(అనుగ్రహమునకై) యెదురుచూచి, స్థితిం=నిలుచుండుటను, చక్రే=చేసెను. హేనాథ=ఓనాథా, (ఏవం=ఈవిధముగా) అహం=నేను, త్వత్సాదృశ్యం=నీతో (శబ్దసాధర్మ్యముచే) సమానత్వమును ఉపేయివానితి=పొందితినని, జ్ఞాత్వా=తెలిసి, మమ=నాకు—నాయందనుట, దయోధాః=దయనుచేయుము ౧౮

తా. ఓరఘుకులోత్తమా! రావణుడు సీతను యెత్తుకొనిపోయినకాలమున సీతయందుఁగల ప్రేమాతిశయముచే నీవు పక్షియగు జటాయువును వానరుడగు సుగ్రీవుని యెదుర్కొని గౌరవించి సముద్రుని యనుగ్రహమునకై నిరీక్షించితివి. నేనును భూసంపాదనయందుగల గొప్పయాశచే యెట్టినీచగుణములుగలవారినైన నెదుర్కొని గౌరవించి వారిసహాయముచే ధనమదాంధుడగు రాజుసమీపముఁజేరి వానియనుగ్రహమునకై యెదురుచూచితిని. ఇట్లు నీతో నేను శబ్దశ్లేషచే సమానుడనని తెలిపి నన్నుఁగాపాడుము. ౧౮

శ్లో. కశ్చి త్త్వద్గుణవారిధి స్స్వసహజ శ్చారూర్మిలాస్యశ్రియం
బిభ్ర త్సన్నిహిత స్సదాగతిశిశు ర్ధీరో విధేయ స్తవ
త్వయ్యా స్తేపిచ వాలిభూ రఘుపతే తారాప్రియ స్తే వశే
క స్తే స్వాశ్రితలోకతాపహరణే తుల్య స్త్రిలోక్యాం ప్రభుః. ౧౯

వ్యా. కశ్చిదితి॥ హేరఘుపతే, చారవః-ఊర్మిళాయాః=తన్నామ్న్యాః-పత్న్యాః అస్యస్య-శ్రియం=శోభాం, సముద్రపక్షే, చారూర్మీణాం=మనోజ్ఞతరంగాణాం-లాస్యశ్రియం=నర్తనశోభాం, బిభ్రత్, సద్గుణవారిధిః, కశ్చిత్ సహజః=లక్ష్మణః, సన్నిహితః=సమీపేవర్తతి. ధీరః, సదాగతిశిశుః=వాయుపుత్రః-మన్దానిలశ్చ, తవ, విధేయో=దాసః, అపిచ, వాలిభూః=అఙ్గదః-వారిభూరితిచ, రలయోరభేదః, త్వయి, ఆస్తే, తారాప్రియః=సుగ్రీవః-శీతాంశుశ్చ, తే, వశే, వర్తతే, త్రిలోక్యాం, స్వాశ్రితలోకతాపహరణే, తే, తుల్యః, ప్రభుః-కః? నకోపీత్యర్థః, సర్వేషాం త్వదాశ్రితవస్తూనాం శైత్యోపపాదకతయా భక్తతాపహరణశక్తి స్తవైవేతిభావః. శార్దూలవిక్రీడితం. కావ్యలింగ మలంకారః. ౧౯

టీక. హేరఘుపతే=ఓరఘుశ్రేష్ఠ, చారు...శ్రియం—(లక్ష్మణపక్షమున) చారు=అందమైన, ఊర్మిలాస్య=ఊర్మిళాదేవి ముఖముయొక్క, శ్రియం=శోభను, (సముద్రపక్షమున)—చారు=సుందరములైన, ఊర్మి=తరంగములయొక్క, లాస్యశ్రియం=నాట్యశోభను) బిభ్రత్=ధరించుచున్నట్టి, సద్గుణవారిధిః=(ల) మంచిగుణముల కాటపట్టయిన, (సముద్రుడనియును మఱియొకయర్థము) కశ్చిత్=ఒకానొక, సహజః=తమ్ముడు (లక్ష్మణుడు) (తవ=నీకు) సన్నిహితః=సమీపించియున్నాడు. ధీరః=ధైర్యవంతుడైన, సదాగతి శిశుః=వాయుపుత్రుడు—ఆఞ్జనేయుడనుట, (మెల్లనిగాలియని మఱియొకయర్థము) తవ=నీకు, విధేయః=దాసుడు (అగుచున్నాడు.) అపిచ=ఇంతేగాదు, వాలిభూః=వాలిపుత్రుడు—అంగదుడనుట, (వారిభూః=జలప్రదేశము,) త్వయి=నీయందు—నీకు స్వాధీనమైయనుట, ఆస్తే=ఉన్నాడు (ఉన్నది.) తారాప్రియః=సుగ్రీవుడు (చంద్రుడు,) తే=నీయొక్క, వశే=అధీనతయందు, వర్తతే=ఉన్నాడు. (నిన్నాశ్రయించిన వస్తువులన్నియు శబ్దశ్లేషచే చల్లనివగుటచే) త్రిలోక్యాం=ముల్లోకములయందు, స్వాశ్రిత...హరణే—స్వ=నిన్ను, ఆశ్రిత=ఆశ్రయించిన, లోక=జనులయొక్క—భక్తులయొక్కయనుట, తాప=పరితాపమును, హరణే=పోగొట్టుటయందు, తే=నీకు, తుల్యః=సమానుడయిన, ప్రభుః=సమర్థుడు, కః=ఎవడు—ఎవడునులేడనుట. ౧౯

తా. ఓరఘుపతీ. ఊర్మిళాదేవి ముఖమునకు మిగుల వికాసమును గలుగఁజేయు నట్టియు, మంచిగుణములకెల్ల నిల్లగు లక్ష్మణుడను తమ్ముడు, (అందముగఁ గదలుచున్న తరంగములచే నొప్పుచున్న సముద్రుడు) సమీపమునందున్నాడు. మగటిమిగల హనుమంతుడు (పిల్లవాయువు) నీకులోనైయుండెను. అంగదుడును (జలప్రదేశము) నీవశవర్తియయ్యెను. సుగ్రీవుడు (చంద్రుడు) నీయాజ్ఞను వర్తియయ్యె. ఇట్లు శబ్దసాధర్మ్యశ్రీముచే చల్లనివస్తువులు స్వాధీనమునందుగల నీవే భక్తులయొక్క సకలసంతాపములఁ బోఁగొట్టఁగలవాడవు. ౧౯

శ్లో. దేవప్రభో వసుమతీతనయా కళత్రమ్
శ్రీమద్వరో వసుమత స్తనుజ స్సఖా తే
త్వం చక్రవర్తిసుతతా మసి రామ యాతః
కః కామితార్థకలనే సదృశః ప్రభు స్తే. ౨౦

వ్యా. దేవేతి॥ హేరామ, దేవ-ప్రభో, తే, కళత్రం=వనితా, వసుమతీ తనయా=భూమిపుత్రీ, ధనశాలిన్యాస్సుతేతిచ గమ్యతే, శ్రీమతాం వరః, వసుమత=సూర్యస్య-ధనినఇతిచ, తనుజః=సుగ్రీవః, తే సఖా=మిత్రం, త్వం చక్రవర్తినో=దశరథస్య, సుతతాం=పుత్త్రిత్వం, యాతః=ప్రాప్తః అసి, కామితార్థకలనే=అభీప్సితార్థదానే, తే, సదృశః-ప్రభుః-కః? నకోపీత్యర్థః. అలంకారః భూర్వ్యక్తి-వసంతతిలకావృత్తం. ౨౦

టీక. దేవప్రభో=దేవతలకు దొరవైన, హేరామ=ఓరామా, తే=నీయొక్క, కళత్రం=భార్య, వసుమతీతనయా=భూపుత్రి-సీతయనుట, ధనవంతురాలి కూతురనిఁయర్థాంతరము, శ్రీమద్వరః=శ్రీమంతులలో శ్రేష్ఠుడైనట్టి, వసుమతః=సూర్యునియొక్క, తనుజః=కుమారుడు—సుగ్రీవుడనుట, ధనవంతుని కుమారుడని యర్థాంతరము, తే=నీయొక్క, సఖా=స్నేహితుడు, త్వం=నీవు, చక్రవర్తిసుతతాం=దశరథ సార్వభౌముని యొక్క పుత్రత్వమును, యాతః=పొందినవాడవు, అసి=అయితివి, (నిన్నాశ్రయించినవారును నీవును గొప్పధనికులగుటచే) కామితార్థకలనే=(భక్తులచే) కోరబడిన ధనముల నొసంగుటయందు, తే=నీకు, సదృశః=సమానుడైన, ప్రభుః=దొర, కః=ఎవడు?—ఎవడును లేడనుట. ౨౦

తా. దేవతేవుడవగునోరామా, నీభార్యభూదేవికూతురు. (ధనికురాలికూతురు.) సంపదగలవారలలో నుత్తముడును, సూర్యునికిఁ బుత్రుడునగు సుగ్రీవుడు (ధనవంతుని కుమారుడు) నీస్నేహితుడు, నీవైతే దశరథచక్రవర్తికిఁ గుమారుడవు. ఈకారణములచే భక్తుల కోరికల నీడేర్చుటయందు నీతో సమానుడెవ్వడును లేడు. ౨౦

శ్లో. విదేహకన్యా ప్రియకాళమేఘో
విపఙ్కతాం ప్రాపయితుం నికామం
భక్తేషు నీరంధ్ర రజోభరేషు
వర్షత్యహో స్వీయకృపామృతాని. ౨౧

వ్యా. విదేహకన్యేతి॥ విదేహకన్యాప్రియ ఏవ-కాళమేఘః=నీలజలదః, నీరన్ధ్రః-రజోభరః-=రజోగుణభరః-ధూళిసమూహశ్చేతి గమ్యతే, భక్తేషు, విపఙ్కతాం పాపరాహిత్యం-విగతపఙ్కత్వంచ, నికామం, ప్రాపయితుం, స్వీయకృపాఏవ-అమృతాని=సుధాః-జలానీచ, వర్షతి. అహో! రూపకోత్థాపిత విచిత్రాలంకారః. వృత్తము పజాతిః. ౨౧

టీక. విదేహ.... మేఘః—విదేహ=జనకమహారాజుయొక్క, కన్యా=కుమార్తెయగు సీతయొక్క, ప్రియ=భర్తయగు శ్రీరాముడనే, కాళమేఘః=నీలమేఘము, నీరన్ధ్రరజోభరేషు=దట్టమైన రజోగుణాతిశయము కలిగినటువంటి—ధూళిసమూహము కలిగినట్టి వస్తువులయందు అని యర్థాంతరము. భక్తేషు=సేవకులయందు, విపఙ్కతాం=పాపములేకుండుటను—బురదలేకుండుటనని యర్థాన్తరము. నికామం=మిక్కిలి, ప్రాపయితుం=పొందించుటకై—భక్తులపాపములను పోగొట్టుటకై యనుట. స్వీయకృపామృతాని—స్వీయ=స్వకీయములైన, కృపా=అనుగ్రహముల నెడు, అమృతాని=అమృతములను,—జలములని యర్థాంతరము, వర్షతి=కురియుచున్నది. అహో=ఆశ్చర్యము. ౨౧

తా. శ్రీరాముడను వర్షాకాలమేఘము మిక్కిలి రజోగుణముతో నిండియున్న భక్తులయందు (ధూళిచేఁ గప్పబడినవస్తువులయందు) గల దోషములను (బురదను) పోగొట్టుటకొరకు తనకృపయనే యమృతములను (జలములను) కురియుచున్నది. ఎంతయాశ్చర్యము. ౨౧

శ్లో. ప్రవిశన్తి దయానద్యో
భగవన్ హృదయం తవ
చిత్రం నదీనతాం యాతి
చిత్తం భక్తకులస్య హి. ౨౨

వ్యా. ప్రవిశంతీతి॥ హేభగవన్, తవ, హృదయం, దయాఏవ-నద్యః, ప్రవిశన్తి, భక్తకులస్య=భక్తసమూహస్య, చిత్తం, నదీనతాం=నదీపతిత్వం, యాతి, దీనతాంనయాతీతిచ, చిత్రం=ఆశ్చర్యం, రూపకోత్థాపితోఽసంగత్యలంకారః. అనుష్టుప్. ౨౨

టీక. హే భగవన్ = ఓ భగవంతుడా, తవ = నీయొక్క, హృదయం = మనస్సును, దయా నద్యః = దయలను నదులు, ప్రవిశన్తి = ప్రవేశించుచున్నవి. (ఇట్లుండగా) భక్త కులస్య = దాసజనసముదాయముయొక్క, చిత్తం = మనస్సు, నదీనతాం = నదీపతిత్వమును, యాతి = పొందుచున్నది. చిత్రం = ఆశ్చర్యము. దయానదులు భగవంతుని హృదయమునం బ్రవేశించుటచే భగవంతుని హృదయమే నదీనత్వమును పొందుట తగియుండగా నట్లుగాక భక్తులహృదయము నదీనత్వమును పొందుటయే చిత్రమనిభావము. "నదీనతాం" అను పదమునకు వాస్తవార్థ మెట్లనగా? దీనతాం = దీనత్వమును, నయాతి = పొందుట లేదు. భక్తులయెడ భగవంతుని యెక్కువదయ కలుగుచుండగా, భక్తులహృదయము సఫలములగు కోర్కెలు గలదగుటచే సంతోషముతో నిండియుండు నని భావము. ౨౨

తా. ఓ సర్వేశ్వరుడా. నీచిత్తమున దయలను నదులు ప్రవేశించగా భక్తుల హృదయము సంతోషముచే నిండుచున్నది. ఆశ్చర్యము. ౨౨

శ్లో. ఆత్మీయ మఘవద్భావం
త్యక్తుం యే త్వా ముపాసతే
తాన్మహాన్మఘవత్త్వం త్వం
చిత్రం నయసి రాఘవ. ౨౩

వ్యా. ఆత్మీయమితి॥ హే రాఘవ! యేజనాః, ఆత్మీయం = స్వకీయం, అఘవద్భావం = పాపవత్త్వం-ఏకపదత్వే, స్వకీయేన్ద్రత్వమితిచ గమ్యతే, త్యక్తుం, త్వాం, ఉపాసతే = భజన్తే, త్వం, తాన్, మహాత్ = అధికం, మఘవత్వ = మిన్ద్రత్వం-మహాతాం మఘవత్వం = శ్రేష్ఠత్వంచ, నయసి = ప్రాపయసి. చిత్రం! విషమాలంకారః. ౨౩

టీక. హే రాఘవ = ఓ రామా, యే = ఏభక్తులు, ఆత్మీయమఘవద్భావం-ఆత్మీయ = తమదియగు, మఘవత్ భావం = ఇంద్రత్వమును (ఆత్మీయం = తమ సంబంధమైన, అఘవద్భావం = పాపము కలిగియుండుటను—తమచే సంపాదింపఁబడిన పాపమననుట) త్యక్తుం = వదలుటకు, త్వాం = నిన్ను, ఉపాసతే = భజించుచున్నారో, తాన్ = ఆభక్తులను, త్వం = నీవు, మహాత్ = గొప్పదియగు, మఘవత్త్వం = ఇంద్రత్వమును (మహాన్మఘవత్త్వం—మహాత్ = గొప్పవారలలో, మఘవత్త్వం = శ్రేష్ఠత్వమును) నయసి = పొందించుచున్నావు. ౨౩

తా. ఓరాఘవా తమకుఁగల యింద్రత్వమును పోగొట్టుకొనగోరి నిన్నుపాసించినజనులకు నింద్రత్వమును పోగొట్టకపోగా దానినే యెక్కువగాఁ జేయుచున్నావు. ఇది మిగుల యాశ్చర్యకరము (అని గమ్యార్థము.) (వాస్తవార్థ మేమనగా) తమయందుఁ

National Library
Calcutta-27.
32497 dt 26.12.57

గల పాపములను పోఁగొట్టుకొనుటకై నిన్ను సేవించెడు భక్తుల పాపములనెల్ల పోఁగొట్టి గొప్పవారలచే గౌరవింపఁదగినవారనుగాఁ జేయుచున్నావు. ౨౩

శ్లో. ఆత్మభవకుశల వత్త్వం
శుభభరతత్వం చ సంబిభర్షి త్వం
మఙ్గళదేవీరమణా
న్నభిద్యసే ఽలం త్వమేవ శుభకలనే. ౨౪

వ్యా. ఆత్మేతి॥ ఆత్మభవా-కుశలవా-యస్య-తస్య-భావ-స్తత్వం-ఆత్మని-భవతీ త్యాత్మభవం-కుశల-మస్యాస్తీతి-ఆత్మభవ కుశలవాన్-తస్య-భావ-స్తత్వంచ, శుభః-భరతో-యస్య-తద్భావస్త్వం-శుభభరస్య=మంగళభారస్య-తత్వం=యాథార్థ్యంచ, సంబిభర్షి=ధారయసి, మంగళదేవీరమణాత్=లక్ష్మీపతేః, నభిద్యసే=అభిన్నోఽసి, అతః, త్వమేవ. శుభకలనే=మంగళవిధానే, అలం=సమర్థోఽసి, కావ్యలింగ మలంకారః. ఆర్యాభేదః. ౨౪

టీక. (ఓరామా) త్వం=నీవు, ఆత్మ...త్వం—ఆత్మభవ=కొడుకులైన, కుశలవత్వం=కుశలవులు కలుగుటను—కుశలవులు కొడుకులుగాఁ గలుగుటనుట, (ఆత్మభవ=స్వాధీనమైన, కుశలవత్త్వం=క్షేమముగలుగుటను) శుభ...త్వంచ—శుభ=శుభకరుడగు, భరతత్వంచ=భరతుడు కలుగుటనున్న (శుభ=శుభములయొక్క, భర=అధిక్యముయొక్క) తత్వంచ=యాథార్థ్యమునున్న, సంబిభర్షి=భరించుచున్నావు. (ఇట్లు శబ్దశ్లేషచే) మంగళదేవీరమణాత్=లక్ష్మీపతికంటె, నభిద్యసే=వేఱుకాకున్నావు. (అతః=ఇందువలన—లక్ష్మీపతికిని నీకును భేదములేకుండుటవలన) త్వమేవ=నీవే (భక్తులకు) శుభకలనే=మంగళములను చేయుటయందు, అలం=సమర్థుడవు (అసి=అగుచున్నావు. ౨౪

తా. ఓరామా. నీవీ యవతారమున, కుశలవులను కుమారులుగను, శుభప్రదుడగు భరతుని తమ్మునిగను పొందియున్నావు. పరత్వమునసైతే, ఇతరాపేక్షలేకయే క్షేమమును పొందఁగలశక్తిని, శుభాతిశయముయొక్క పేరను పొందియున్నావు. ఇట్లు శబ్దశ్లేషచే శ్రీమన్నారాయణునికంటె నభిన్నుడవుగాన భక్తులకు శుభముల నొసంగుటయందు నీవే సమర్థుడవుగాని మఱియొకడు లేఁడు. ౨౪

శ్లో. శత్రుఘ్ననామా సహజ స్త్వదీయ
స్త్వం వాలిహా స్తేతి జగత్ప్రసిద్ధః

దూతో బిభర్త్యా శుగజాతభావం
చాతుర్యరీణాం హననే తవైవ. ౨౫

వ్యా. శత్రుఘ్న ఇతి॥ త్వదీయ స్సహజ శ్శత్రుఘ్ననామా, త్వంవా లిహన్తా, త్వంవా=త్వమేవ, వేత్యవధారణే, అరిహన్తా=శత్రుహన్తేతి చ-గమ్యతే, వలయోర భేదః, జగతి ప్రసిద్ధోఽసి, దూతః, ఆశుగజాతభావం=మారుతపుత్రత్వం-బాణసమూహత్వంచ, బిభర్తి, అతః, అరీణాం, హననే, తవైవ చాతురీ, అస్తీతి శేషః, అనేన భగవతో భక్తపరిపన్థి నిరసనచాతుర్యం ప్రతిపాదితమ్. ఇంద్రవజ్రావృత్తం. ౨౫

టీక. హేరామ=ఓరామా! త్వదీయః=నీసంబంధుడగు, సహజః=సోదరుడు తమ్ముడనుట, శత్రుఘ్ననామా=శత్రుఘ్నుడను పేరుగలవాడు. త్వం=నీవు, వాలి హన్తా=వాలినిఁజంపినవాడవు (త్వంవా=నీవే, అరిహన్తా=శత్రువులఁ జంపువాడవని మఱియొక యర్థము) ఇతి=అని, జగత్ప్రసిద్ధః=లోకమున వాడుకగలవాడవు. (తే, నీయొక్క) దూతః=దూత (ఆజ్ఞ చేయువాఁడు,) ఆశుగజాతభావం—ఆశుగ=వాయుదేవు నివలన, జాతభావం=పుట్టుటను, బిభర్తి=ధరించుచున్నాడు. (ఆశుగ=బాణముల యొక్క, జాత=సమూహముయొక్క, భావం=ధర్మమును, బిభర్తి=ధరించుచున్నాడు.) అనేకబాణములు చేయుపని నొకహనుమన్తుడే చేయగలడని భావము. (అతః=ఇందు వలన) అరీణాం=శత్రువులయొక్క, హననే=చంపుటయందు, తవైవ=నీకే, చాతురీ=నేర్పు, (అస్తి=కలదు) ౨౫

తా. ఓదాశరథీ నీతమ్ముడు శత్రుఘ్నుడని సార్థకమగు పేరుగలవాడు. నీవైతే, లోకమున నెవరికిని జయింపఁదగని వాలినిఁజంపినవాడవు. నీదూతయగు హనుమన్తుడు మహాబలుడగు వాయుదేవుని కుమారుడగుటచే నెట్టి పగతురకైన రూపుమాపగలవాడు. ఇట్టిసహాయ సంపదచేతను, సహజశౌర్యగుణముచేతను, భక్తుల విరోధులను నిరసించుట యందు నీవే తగినవాడవు. ౨౫

శ్లో. కులే వసుమతో జన్మ పునర్వసుదినే తవ
ధనాఢ్యతోఽనుజో భక్తో భాగ్యే తుల్యోఽస్తి కస్తవ. ౨౬

వ్యా. కులఇతి॥ వసుమతః=స్సూర్యస్య-బహుధనశాలినశ్చ, కులే=వంశే గృహేచ, పునర్వసుదినే=పునర్వసునక్షత్రే-బహుధనదివసేచ, తవ, జన్మ=ఉత్పత్తిః, భక్తో-విభీషణ ఇత్యర్థః, ధనాఢ్యతోఽనుజః=కుబేరభ్రాతా, భాగ్యే, తవ, తుల్యః, కోఽస్తి? నకోఽపీత్యర్థః. ౨౬

DBA000003247TEL

టీక. హేరామ=ఓరామా. వసుమతః=సూర్యునియొక్క (ధనవస్తునియొక్క యని యర్థాన్తరము) కులే=వంశమునందు, (గృహమునందని యర్థాన్తరము) పునర్వసు దినే=పునర్వసునక్షత్రముతోఁగూడిన దినమునందు (బహుసంపదనొసంగు గ్రహయోగముగల దినమునయని యర్థాన్తరము) తవ=నీయొక్క, జన్మ=అవతారము (అభూత్=ఆయెను) (మఱియు) తవ=నీయొక్క, భక్తః=భక్తుడు, ధనాఢ్యస్యానుజః=కుబేరుని తమ్ముడు—విభీషణుడనుట. (ధనముగలవాని తమ్ముడని యర్థాన్తరము) (అతః=ఇందు వలన) భాగ్యే=సంపదవిషయమై, తవ=నీకు, తుల్యః=సమానుడు, కః=ఎవడు, అస్తి=కలడు—ఎవడును లేడనుట. ౨౨

తా. ఓభాగ్యశాలుడా. నీవు సూర్యవంశమున (ధనముగలవాని గృహమునందు) పునర్వసు నక్షత్రమునందు (మహాభాగ్యమునిచ్చు గ్రహసంబంధముగల దినమునందు) జన్మించితివి. ఇంతేగాక నీభక్తుడగు విభీషణుడుగూడ కుబేరునితమ్ముడు, గాన భాగ్య వంతులలో నీతో సమానుడెవ్వడును లేడు. ౨౨

శ్లో. త్వం చాపభఙ్గం కృతవాన్ కలావ
చ్చూడామణే స్త్వత్పదధూళిలేశః
శిలా మదృశ్యాం సుదృశం వితేనే
కస్తే కలాదానవిధౌ సమానః. ౨౩

వ్యా. త్వమితి॥ త్వం, కలావచ్చూడామణేః=శ్చన్ద్రచూడస్య-విద్వచ్ఛేఖరస్యచ, చాపభఙ్గం=ధనుర్భంజనం, శేతిభిన్నంపదం, అపభఙ్గం=పరాభవంచ, కృతవానసి, త్వత్పాదధూళిలేశః, అదృశ్యాం, శిలాం, సుదృశం=వారిజేక్షణాం-విదుషీంచ, వితేనే, కలాదానవిధౌ, తవ, సమానః కః? నకోపీత్యర్థః. ఉపజాతిః. ౨౩

టీక. (హేరామ=ఓరామా) త్వం=నీవు, కలావచ్చూడామణేః=కలావత్=చన్ద్రుడు, చూడామణేః=శిరోరత్నముగా గలిగిన శివునియొక్క, చాపభఙ్గం=విల్లు విఱుచుటను, (కలా....మణేః=కలావత్=విద్యావన్తులకు, చూడామణేః=శిరోభూషణమైన—వన్దనీయుడైనయనుట, పండితునియొక్క, అపభఙ్గంచ=పరాభవమునున్ను) కృతవాన్=చేసినవాడవు, (అసి=అగుచున్నావు) (కిఞ్చ=మఱియు) త్వత్....లేశః—త్వత్=నీయొక్క, పద=పాదములయందున్న, ధూళి=పరాగముయొక్క, లేశః=స్వల్పాంశము—కొంచెమనుట. అదృశ్యాం=చూచుటకుతగని, శిలాం=రాతిని, సుదృశం=మంచికన్నులుకల స్త్రీశ్రేష్ఠనుగా, (జ్ఞానవన్తురాలినిగా యని యర్థాన్తరము) వితేనే=చేసెను. (అతః=ఇందువలన) కలాదానవిధౌ—కలా=తేజస్సుయొక్క, దాన=ఇచ్చు

టయనే, విధౌ = పనియందు, తవ = నీకు, సమానః = సమానుడు, కః = ఎవడు — ఎవడు నులేడనుట. ౨౭

తా. ఓ రామా. నీవు షోడశకళా పరిపూర్ణుడగు చన్ద్రుని శిరస్సున ధరించిన యీశ్వరుని విల్లును విఱిచితివి. (పండితులలో నుత్తమునికి పరాభవమును కలుగఁజేసితివి) మఱియు నీపాదరేణులేశము గౌతమ మహాముని శాపముచేత లారూపమునొంది మహారణ్యమున చూచుటకు వీలులేకయున్న యహల్యను పూర్వరూపముగలదానిగాఁ (పండితురాలినిగా) జేసితివి; గాన తేజస్సునిచ్చుటలో నీకు సమానుడెవడును లేడు. ౨౭

శ్లో. త్వయి ప్రభో తత్త్వమృతం సదా ఽస్తే
మహౌషధిక్షోణిధరస్య నేతా
దూతశ్చ జైవాతృకకీర్తిమాంస్తే
కస్త్వత్సమో వ్యాధినివృత్తిదక్షః. ౨౮

వ్యా. త్వయీతి॥ హే ప్రభో, త్వయి, తత్త్వం = సత్యం, ఋతం = సూనృతవాణీ, తత్ తు-అమృత-మితిచ-పదచ్ఛేదే, తత్ = ప్రసిద్ధం, అమృతం త్వితిచ ప్రతీయతే, సదాఽఽస్తే, దూతః మహౌషధిక్షోణిధరస్య = ఓషధిపర్వతస్య, నేతా, జైవాతృకకీర్తిమాన్ = చంద్రసదృశకీర్తిశాలీచ-భిషక్సంబంధికీర్తిమాంశ్చ, 2॥ జైవాతృకస్త్విందు భిషగితివిశ్వః। వ్యాధినివృత్తిదక్షః, త్వత్సమః, కః? నకోఽపీత్యర్థః, కావ్యలింగం. వృత్తం పూర్వవత్. ౨౮

టీక. హే ప్రభో = ఓ ప్రభూ. త్వయి = నీయందు, తత్త్వం = సత్యము, ఋతం = సూనృతము—ప్రియమైన సత్యమనుట. (తత్ = ప్రసిద్ధమైన, అమృతం తు = అమృతమైతే యని యర్థాన్తరము) సదా = ఎల్లప్పుడును, ఆస్తే = ఉన్నది తే = నీయొక్క దూతః = దూత, మహౌషధిక్షోణిధరస్య = సంజీవిపర్వతమునకు, నేతా = నాయకుడు, జైవాతృకకీర్తిమాన్ = చన్ద్రునితో సమానమైన కీర్తిచే నొప్పువాడును. (వైద్యసంబంధమగు కీర్తిచే నొప్పువాడని యర్థాంతరము) (అతః = ఇందువలన) వ్యాధినివృత్తిదక్షః = (భక్తుల) వ్యాధులఁ బోగొట్టుటయందు సమర్థుడు, త్వత్సమః = నీతో సమానుడు, కః = ఎవడు? ఎవడును లేడనుట. ౨౮

తా. ఓ సర్వలోకనాయకుడా? నీవు సత్యమునకు సూనృతమునకు (అమృతమునకు) స్థానభూతుడవు. నీదూతయగు హనుమన్తుడన్ననో, సంజీవిపర్వతమును స్వాధీనముఁజేసికొనినవాడు, చన్ద్రునివలె స్వచ్ఛమైన కీర్తిగలవాడును (వైద్యసంబంధమైన

కీర్తితోఁ గూడినవాడును) గనుక భక్తుల వ్యాధులను నశింపఁజేసి సౌఖ్యము నొందించుటకు నీవే సమర్థుడవు. ౨౮

శ్లో. సభక్తి సంయోజ్య కరద్వయం యో
నరో ఽఞ్జలిం నాథ దదాతి తుభ్యం
కరాన్ సహస్రం భువి సంకలయ్య
తస్యాఞ్జలీన్ సంజనయన్తి భూపాః. ౨౯

వ్యా. సభక్తీతి॥ హే నాథ, యో నరః, సభక్తి యథాతథా, కరద్వయం, సంయోజ్య తుభ్య మంజలిం దదాతి; భువి, తస్య, భూపాః, సహస్రం, కరాన్ = హస్తాన్ రాజదేయధనానిచ, ని "బలిహస్తాంశవః కరాః" ఇత్యమరః. సంకలయ్య అంజలీన్, సఞ్జనయన్తి, భక్త్యా త్వాం ప్రణమన్నరః చక్రవర్తీ భవతీత్యర్థః, పరివృత్తిరలంకారః. వృత్తం భార్గవత్. ౨౯

టీక. హే నాథ = ఓ నాథుడా, యః = ఏ, నరః = మనుష్యుడు, సభక్తి (యథా తథా) భక్తితోఁ గూడినట్టుగా, కరద్వయం = చేతుల రెండిటిని, సంయోజ్య = చేర్చి, తుభ్యం = నీకొఱకు, అఞ్జలిం = దోసిలిని—నమస్కారము ననుట, దదాతి = ఇచ్చుచున్నాడో—చేయుచున్నాడో యనుట, భువి = భూమియందు, తస్య = వానికి—ఆభక్తునకనుట, భూపాః = రాజులు, సహస్రం = వేయియైన, కరాన్ = హస్తములను (పన్నులను) సంకలయ్య = కూర్చి, అఞ్జలీన్ = దోసిలులను—నమస్కారముల ననుట, సఞ్జనయన్తి = పుట్టించుచున్నారు—చేయుచున్నారనుట. భక్తిచేత నీకు నమస్కరించువాడు చక్రవర్తియగు ననియర్థము. ౨౯

తా. ఓ ప్రభువా! ఐశ్వర్యమునకై భక్తిచేఁ జేతులజోడించి నీకు నమస్కారము నొక్కసారి చేసినవాడు సమస్త సామంతరాజులవలన ననేక నమస్కార పూర్వకముగా పన్నులగ్రహించు సార్వభౌముడగుచున్నాడు. ౨౯

శ్లో. వైకుణ్ఠవాసా దిహ రామ వాసే
భేద స్తదా ఽఽసీ దరిసంభృతి స్తే
అత్రా ఽరినాశ స్సమరే దరాను
వృత్తిః పురా ఽభూద్దరధూతి రుర్వ్యామ్. ౩౦

వ్యా. వైకుణ్ఠేతి॥ హే రామ, వైకుణ్ఠవాసాత్, ఇహ = భూమౌ, వాసే, భేదః, ఉచ్యత ఇతి శేషః, తదా = వైకుణ్ఠవాసే, తే, అరిసంభృతిః = సుదర్శనధారణం-శత్రుభ

రణ మితిచ ప్రతీయతే, అత్ర=భూమౌ వాసే, సమరే, అరినాశః, పురా, దరానువృత్తిః= శఙ్ఖానుసరణం-భయానుసరణ మితిచ ప్రతీయతే, అభూత్, ఉర్వ్యాం=భూమౌ, దర ధూతిః=భయనివారణం, అనేన నారాయణావస్థాతో రామావస్థాయాం భగవతో వ్యతిరేకో వ్యజ్యతే. ఇంద్రవజ్రావృత్తం. ౩౦

టీక. హేరామ=ఓరామా, తే=నీకు, వైకుణ్ఠవాసాత్=వైకుణ్ఠమున నుండుటకంటె, ఇహ=ఈభూమియందు, వాసే=నివసించుటయందు, భేదః=భేదము (ఉచ్యతే=చెప్పఁబడుచున్నది) తదా=ఆవైకుణ్ఠమున నివసించునప్పుడు, తే=నీకు, అరిసంభృతిః=చక్రమును ధరించుట, (శత్రువుల నోర్చుటయని గమ్యమానార్థము) అత్ర=ఈభూమియందు నివసించునపుడు, సమరే=యుద్ధమున, అరినాశః=శత్రునాశము (ఇదిగాక మఱియొక భేదము గూడఁగలదు) పురా=పూర్వమున—వైకుణ్ఠమునందునపుడనుట, దరానువృత్తిః=శఙ్ఖము ననుసరించుట—శఙ్ఖమును విడువకుండుటయనుట (భయమును వదలకుండుటయని గమ్యమానార్థము) ఉర్వ్యాం=భూమియందు (ఈయవతారకాలమునందు) దరధూతిః=(భక్తులయొక్క—) భయమును పోఁగొట్టుటయు, అభూత్=ఆయెను.

తా. ఓరామా, నీవు వైకుణ్ఠముననుండు నప్పటికంటె నీయవతారకాలమున భేదము కలవాడవైతివి. అదెట్లన వైకుణ్ఠవాసకాలమున (అరి) (దర) చక్రమును శఙ్ఖమును ధరించితివి. ఈయవతారకాలమునను (అరి) శత్రువులను, (దర) (భక్తుల) భయమును నశింపఁజేసితివి. ౩౦

శ్లో. సంవ్యఞ్జయన్తి రఘునాథ హరే రభేదం
పాణిస్ఫుర జ్జలజశఙ్ఖ రథాఙ్గరేఖాః
స్వామిన్ దృశోశ్చ పురుషోత్తమ పుణ్డరీక
శోభా స్తనౌ తవ నవీనపయోదభాసః. ౩౧

వ్యా. సంవ్యఞ్జయన్తీతి॥ హేరఘునాథ-స్వామిన్-పురుషోత్తమ, పాణి స్ఫురజ్జలజ శఙ్ఖ రథాఙ్గ రేఖాః, దృశోశ్చ, పుణ్డరీకశోభాః, తనౌ, నవీనపయోదభాసశ్చ, తవ, హరేః, అభేదం, అభిన్నత్వం, సంవ్యఞ్జయన్తి=సూచయంతి. వసంతతిలకావృత్తమ్. ౩౧

టీక. పురుషోత్తమ=పురుషశ్రేష్ఠుడవైనట్టియు, స్వామిన్=ఈశ్వరుడవైనట్టియు, హేరఘునాథ=ఓరామా. పాణి.... రేఖాః-పాణి=హస్తములయందు, స్ఫురత్=ప్రకాశించుచున్న, జలజ=పద్మాకారము కలిగినట్టియు, శఙ్ఖ=శఙ్ఖాకారము కలిగినట్టియు, రథాఙ్గ=చక్రాకారము కలిగినట్టియు, రేఖాః=రేఖలును, దృశౌ=నేత్రముల

యందు, పుండరీకశోభాః = తెల్లదామర కాంతులును, తనౌ = శరీరమున, నవీన...భాసః—నవీన = క్రొత్తదైన—తొలకరి కాలమునందలి నీలకాంతిగల యనుట, పయోద = మేఘము యొక్క, భాసః = కాంతులును, తవ = నీకు, హరేః = శ్రీ మహావిష్ణువునకు, అభేదం = ఏకత్వమును, సంవ్యఞ్జయన్తి = తెలుపుచున్నవి. ౩౧

తా. ఓరామా! హస్తములయందుగల పద్మ, శఙ్ఖ, చక్ర రేఖలు, కన్నులయందుగల తెల్లతామరకాంతులు, శరీరమందలి నీలమేఘకాంతులు, నీకును, విష్ణువునకు భేదములేకపోవుటను స్ఫుటపరుచుచున్నవి. ౩౧

శ్లో. ఆత్మనిబిడౌజసం త్వా
మాశాస్యం శుభగుణేషు యుద్ధభువి
భీమం రామం భిన్నమ్
జానీమో వాసవా ద్విధే గ్గిరిశాత్. ౩౨

వ్యా. ఆత్మనీతి॥ హేరామ, ఆత్మని = దేహే-నిబిడౌజసం, ఆత్మని = స్వరూపే, బిడౌజస = మింద్రమితిచ, శుభగుణేషు = శోభనగుణవిషయే, ఆశాస్యం = ఆశంసనీయం, ఆశాసు = దిశాసు-అస్యాని-యస్య-తథోక్తం, బ్రహ్మాణమితిచ, యుద్ధభువి, భీమం = భయంకరం-శివమితిచ, త్వాం, వాసవా ద్విధే గ్గిరీశాత్, భిన్నమ్, జానీమః, అత్యవసాయాతిశయోక్తి మూలకం రూపకం. ఆర్యాభేదః. ౩౨

టీక. ఆత్మ...సం—ఆత్మ = శరీరమున, నిబిడ = దట్టమైన, ఓజసం = బలము కలిగినట్టిన్ని (ఆత్మని = స్వరూపమున, బిడౌజసం = ఇన్ద్రుడైనట్టియు—ఇన్ద్రునివలె నీల కాంతిగలిగినట్టి యనుట.) శుభగుణేషు = మంచిగుణములయెడ, ఆశాస్యం = కొనియాడదగినట్టియు (ఆశాస్యం—ఆశా = నలుదిక్కులయందు, అస్యం = ముఖములుగల బ్రహ్మయైనట్టియు) యుద్ధభువి = యుద్ధభూమియందు, భీమం = (శత్రువులకు) భయంకరుడైనట్టియు (భీమం = శివుడైనట్టియు) రామం = శ్రీరాముడవైన, త్వాం = నిన్ను (వయం = మేము) వాసవాత్ = ఇన్ద్రునికంటెను, విధేః = బ్రహ్మకంటెను, గిరీశాత్ = శివునికంటెను, భిన్నం = వేరయినవానినిగా, జానీమః = తెలిసికొనుచున్నాము. ౩౨

తా. ఓరామా! నీవు దేహమున మిక్కిలి బలముగలవాడవు (ఇన్ద్రునివలె నల్లనివాడవు) కొనియాడదగిన మంచిగుణములుగలవాడవు. (చతుర్ముఖుడవు) యుద్ధభూమియందు శత్రువుల కపరిమితమగు భయముఁజేయువాడవు (శివుడవు) ఇట్టి నిన్ను, యిన్ద్రబ్రహ్మ శివులకంటె వేరయినవానినిగా, మేము తెలిసికొనుచున్నాము. ౩౨

శ్లో. శృఙ్గారః కిల మూర్తిమాన్ వసుమతీపుత్ర్యా విహారే మిథోఽ
రణ్యే తాపసపుఙ్గవాగ్రధరణౌ శాన్తో వపుష్మానివ
యుద్ధక్షోణిషు యాతుధానవితతే రౌద్రో యథా ఽఽప్తాకృతిః
కశ్చిన్నః కులదైవతం విజయతే కోదణ్డవిద్యాగురుః. 33

వ్యా. శృఙ్గార ఇతి. వసుమతీపుత్ర్యాః=సీతాయాః, మిథో=రహసి, విహారే, మూర్తిమాన్, శృఙ్గారః-రసః కిల, కిలేత్యుత్ప్రేక్షాయాం, అరణ్యే, తాపసపుఙ్గవానాం-అగ్రధరణౌ=పురః ప్రదేశే, వపుష్మాన్=మూర్తః, శాన్తో రస ఇవ, సంభావనాయామివ శబ్దః, యుద్ధక్షోణిషు, యాతుధానానాం-వితతే=సమూహస్య, ఆప్తాకృతి=ధృతమూర్తిమాన్, రౌద్రో రసో యథా, కోదణ్డవిద్యాగురుః, సః, కులదైవతం, కశ్చిత్, రామ ఇత్యర్థః, విజయతే. ఉత్ప్రేక్షా. శార్దూలవిక్రీడితం. 33

టీక. వసుమతీపుత్ర్యాః=సీతాదేవికి, మిథః=రహస్యమునందలి, విహారే=క్రీడయందు, మూర్తిమాన్=ఆకారముగల, శృంగారః కిల=శృంగారరసమో యన్నట్లును; అరణ్యే=దణ్డకారణ్యమునందు, తాపసపుఙ్గవాగ్ర ధరణౌ—తాపసపుఙ్గవ=మునిశ్రేష్ఠుల యొక్క, అగ్రధరణౌ=ఎదుట, వపుష్మాన్=శరీరముగల, శాన్త ఇవ=శాన్తరసమో యన్నట్లును, యుద్ధక్షోణిషు=యుద్ధభూములయందు, యాతు....తేః, యాతుధాన=రాక్షసులయొక్క, వితతేః=సమూహమునకు, ఆప్తాకృతిః=పొందఁబడిన రూపముగల, రౌద్రో యథా=రౌద్రరసమాయన్నట్లును తోచుచున్న, కోదణ్డ విద్యాగురుః=ధనుర్విద్యాచార్యుడైన, కశ్చిత్=ఒకానొక, నః=మాయొక్క, కులదైవతం=ఇలువేల్పు—శ్రీరాముడనుట, విజయతే=సర్వోత్కర్షముగ నొప్పుచున్నది. 33

తా. రహస్యమునందు క్రీడించువేళ శృంగారరసము దేహమును ధరించి వచ్చినదాయనునట్లు సీతాదేవికిని, దణ్డకారణ్యమున వినయాదిగుణములచే నొప్పుచు రూపముఁ దాల్చిన శాన్తరసమో యనునట్లు మునులకును, యుద్ధభూములయందు వద్దులేక విజృంభించుటచే సాకృతిఁ గైకొన్న రౌద్రరసమో యనునట్లు రక్కసుల గుంపునకును తోచుచు విలువిద్యయం దపారనిపుణతకలిగి యిట్టిదట్టిదని నిరూపించుటకు శక్యము కాని శ్రీరామరూపమైన మాకులదైవము సర్వాతిశాయియై యొప్పుచున్నది. 33

ఈశ్లోకమున ప్రశ్నోత్తరములచే శ్రీరామ మహిమ వర్ణింపఁబడుచున్నది.

శ్లో. కా విద్యా మహితా సఖే శృణు భవేద్యా సత్కవిత్వాన్వితా
శ్లాఘ్యా కా కవితా యయా హరికథా సంవర్ధ్యతే భక్తితః

కిం సుశ్రావ్య మదో యశస్సు చరితై ర్భూత్వా క్షితౌ యత్కృతం
కీదృగ్భి శ్చరితై ర్మహీతనుభవా పాణిగ్రహాద్యై శ్శుభైః. ౩౮

వ్యా. కేతి॥ హేసఖే, మహితా, విద్యా, కా? ఇతిప్రశ్నః, శ్రుణు, యా-విద్యా-సత్కవిత్వాన్వితా-సా మహితేత్యధ్యాహారేణోత్తరం, కాకవితా శ్లాఘ్యే? తిపునఃప్రశ్నః, యయా = కవితయా, భక్తితః-హారియశ-స్సంవర్ధ్యతే; సా-కవితా-శ్లాఘ్యేత్యధ్యాహారేణోత్తరం, అమువ్య = హారేః-యశాంసి-అదోయశాంసి, తేషు, కిం యశః? సుశ్రావ్యం= సుఖేనశ్రావ్యమితిప్రశ్నః, క్షితౌ, భూత్వా = ఆవిర్భూయ, సుచరితైః, యద్యశః కృతం, హారిణేతి శేషః, తచ్ఛ్రావ్యమిత్యధ్యాహారేణోత్తరం, కీదృగ్భి శ్చరితైః, "కృతం, యశ," ఇత్యధ్యాహారేణపునః ప్రశ్న, శుభైః, మహీతనుభవాయాః = సీతాయాః-పాణిగ్రహాద్యై "శ్చరితైః కృతం యశస్సుశ్రావ్య" మిత్యధ్యాహారేణోత్తరం, శ్రీరామచరిత్ర వర్ణన సహిత కవితా రహితా విద్యా నశ్లాఘ్యే తినిష్కృష్టోఽర్థః. ఉభావితి ప్రాచీన పక్షే ఉత్తరాలంకారః. ౩౮

టీక. (ప్రశ్న.) హేసఖే=ఓ స్నేహితుడా. మహితా = పూజ్యరైన—ఉత్తమరైన యనుట, విద్యా = చదువు, కా = ఏది. (ఉత్తరము) (త్వం = నీవు) శ్రుణు = వినుము. యా = ఏవిద్య, సత్కవిత్వాన్వితా—సత్ = శ్రేష్ఠమైన, కవిత్వ = కవిత్వముతో, అన్వితా = కూడినదో (సా = ఆవిద్య) మహితా = ఉత్తమరైనది. (ప్ర) కా = ఏ, కవితా = కవిత్వము, శ్లాఘ్యా = కొనియాడఁదగినది. (ఉ) యయా = ఏకవిత్వముచేత, భక్తితః = భక్తివలన హారియశః = భగవంతునికీర్తి, సంవర్ధ్యతే = వృద్ధిఁబొందింపఁబడుచున్నదో, ప్రకటన చేయఁబడుచున్నదో యనుట (సా = ఆకవిత, శ్లాఘ్యా = కొనియాడఁదగినది) (ప్ర) అదోయశస్సు—అదః = ఈవిష్ణుమూర్తియొక్క, యశస్సు = యశస్సులయందు, కిం = ఏయశస్సు, సుశ్రావ్యం = సుఖముగా వినఁదగినది, (ఉ) క్షితౌ = భూమియందు, భూత్వా = అవతరించి, సుచరితైః = మంచినడతలచేత (హారిణా = విష్ణుమూర్తిచేత) యత్ = ఏ, యశః = యశస్సు, కృతంఽచేయబడినదో (తత్ = ఆయశస్సు, శ్రావ్యం = వినదగినది.) (ప్ర) కీదృగ్భిః = ఎటువంటి, చరితైః = నడతలచేత, కృతం = చేయఁబడిన (యశః = కీర్తి) (ఉ) మహీ....ద్యైః—మహీతనుభవా = భూపుత్రియగు సీతయొక్క పాణిగ్రహాద్యైః = వివాహము మొదలగు, శుభైః = మఙ్గళకరములైన (చరితైః = నడతలచేత, కృతం = చేయఁబడినది. శ్రీరామచరిత్ర వర్ణనతోఁగూడిన కవిత్వముచే నొప్పు విద్యయే కొనియాడఁదగినదని ఫలితార్థము. ౩౮

తా. (ప్రశ్న) ఓమిత్రుడా, భూమియందుఁగల విద్యలలో మంచిదేది. (ఉత్తరము) ఓయీ, నేనుచెప్పువాక్యమును వినుము. మంచికవిత్వముతోఁగూడిన విద్యయే

శ్రేష్ఠ మైనది. (ప్ర) మంచికవిత్వమన నెద్ది? (ఉ) భక్తితో భగవత్కీర్తిని ప్రకటించున దియే మంచికవిత్వము. (ప్ర) భగవత్కీర్తులలో వీనుల కింపైనకీర్తియేది? (ఉ) విష్ణుమూర్తి భూమియం దవతరించి ప్రవర్తనలచే సంపాదించిన కీర్తియే వీనులకింపైనది. (ప్ర) ఆప్రవర్తన లెవ్వి? (ఉ) శ్రీ సీతాకల్యాణము మొదలగునవి. ౩౪

శ్లో. దాම్పత్యం శ్రేయసే భూయా
ద్గణనాఽతీత వైభవం
కౌసల్యావసుధే యేన
సంబన్ధినౌ బభూవతుః. ౩౫

వ్యా. దాంపత్యమితి॥ యేన, దాంపత్యేన, కౌసల్యావసుధే, సంబంధినౌ, బభూవతుః, అన్వయస్సుగమం. పర్యాయోక్తం. వృత్తమనుష్టుప్ఛంద౽. ౩౫

టీక. యేన=ఏదాంపత్యముచేత, కౌసల్యావసుధే=కౌసల్యాదేవియు, భూదేవియు, సంబంధినౌ=సంబంధముకలవారలు, బభూవతుః=అయిరో, గణ....వం—గణనా=లెక్కించుటకు, అతీత=దాటిన—లెక్కపెట్టుటకు వీలుకానియనుట, వైభవం=ఐశ్వర్యము కలిగినట్టి (తత్=ఆ) దాంపత్యం=దాంపత్యము, నః=మాయొక్క, శ్రేయసే=మంగళములకొఱకు, భూయాత్=అగుంగాక. ౩౫

తా. కౌసల్యాదేవియు భూదేవియు వియ్యపురాండ్రగుటకు కారణభూతులగు మితిమీరిన వైభవముకల శ్రీరామ సీతారూప దంపతులు మాకు శుభముల నిదుదురుగాక. ౩౫

శ్లో. అఖిలదుష్కృతి సంహృతి సంహృతిం
సకలభవ్యగతిం చ యదీ చ్ఛసి
రఘుపతిం సతతం స్మృతిమార్గతో
హృదయ మా దయమాన మపాకురు. ౩౬

వ్యా. ఇతఃపరం చతుర్థపాదే యమకత్వాత్ తస్య పదచ్ఛేదం ప్రథమం కృత్వా తతో౽ర్థః క్రియతే॥ అఖిలేతి॥ హృదయ, మా, దయమానం, అపాకురు, ఇతిపదచ్ఛేదః॥ హేహృదయ, అఖిలదుష్కృతి సంహతేః, సంహృతిం=నాశం, సకలభవ్యగతించ, ఇచ్ఛసియది, సతతం, స్మృతిమార్గతః, దయమానం, రఘుపతిం, మా౽పాకురు=మాత్యజ. ద్రుతవిలంబిత వృత్తమ్. ౩౬

టీక. హేహృదయ = ఓమనసా. త్వం = నీవు అఖిల...లిం—అఖిల = సకలము లైన, దుష్కృతి = పాతకములయొక్క, సంహతేః = సమూహముయొక్క, సంహృతిం = వినాశమును, సకల....లింశ—సకల = సమస్తములైన, భవ్య = క్షేమముల యొక్క, కలించ = ప్రాప్తినిన్ని, ఇచ్ఛసియదె = కోరుచుంటివేని, సతతం = ఎల్లపుడు, స్మృతిమార్గతః = స్మరణమనే మార్గమునుంచి, దయమానం = దయానిధియగు, రఘుపతిం = శ్రీరాముని, మాపాకురు = తొలగింపకుము—స్మృతిమార్గమునసే యుంచుమనుట. ౩౭

తా. ఓమనసా, నీవు దయాసముద్రుడగు శ్రీరాముని యెల్లపుడు వదలక ధ్యానించితివేని సమస్తపాపములు నశించును.. సకలశుభములు చేకూరును. ౩౭

శ్లో. రఘుపతే తవ పాదసరోరుహం
సకుతుకం శిరసా ప్రణమామ్యహం
కరుణయా ఽధిక మత్ర మహాప్రభో
జనయ మే నయ మేవ సదా హృది. ౩౮

వ్యా. రఘుపతఇతి॥ మే, నయం, ఏవ, ఇతిపదచ్ఛేదః—హేరఘుపతే, నయం = నీతి మేక, జనయ = ఉత్పాదయ, అన్యత్సుగమం, రూపకం, వృత్తం పూర్వవత్. ౩౮

టీక. హేరఘుపతే = ఓశ్రీరామా! అహం = నేను, తవ = నీయొక్క, పాదసరోరుహం = పాదపద్మమును, సకుతుకం = (యథాతథా) సంతోషముతోఁ గూడికొన్నట్టుగా, శిరసా = శిరస్సుచేత, ప్రణమామి = నమస్కరించుచున్నాను. హేమహాప్రభో = ఓ సర్వేశ్వరుడా, అత్ర = ఈలోకమున, సదా = ఎల్లపుడును, మే = నాయొక్క, హృది = హృదయమున, కరుణయా = దయచేత, నయమేవ = నీతినే, అధికం = ఎక్కువగా, జనయ = పుట్టింపుమా. ౩౮

తా. ఓరామా! నేను పద్మమువలె కోమలమైన నీచరణమును సంతోషముతోఁ దలవంచి మ్రొక్కుచున్నాను. నీవు నాయందు దయకలవాడవై నన్ను నీతిమార్గము నుండి తొలగకుండఁ జేయుము. ౩౮

శ్లో. జనకరాజసుతాప్రణయిన్ విభో
దినకరాన్వయసిన్ధు సుధాకర
తవ పదం నమత శ్శిరసా సదా
కలయ మే లయ మేవ శుచా మిహ. ౩౯

వ్యా. జనకేతి. కలయ, మే, లయ, మితిపదచ్ఛేదః॥ మే శుచాం=దుఃఖానాం, లయం=నాశమేవ, కలయ అన్వయక్రమం. వృత్తం పూర్వవత్. ౩౮

టీక. దిన....కర—దినకర=సూర్యునియొక్క, అన్వయ=వంశమునే, సింధు=సముద్రమునకు, సుధాకర=చంద్రుడవైనట్టియు, జనక....యః—జనకరాజ=జనకమహారాజుయొక్క, సుతా=పుత్రికయగు-సీతాదేవియందు, ప్రణయః=అనురాగము కలిగినట్టి, విభో=ప్రభువైన శ్రీరామా, ఇహ=ఈలోకమునందు, తవ=నీయొక్క, పదం=అడుగును, సదా=ఎల్లపుడు, శిరసా=శిరస్సుచేత, నమతః=నమస్కరించుచున్న, మే=నాయొక్క, శుచాం=దుఃఖములయొక్క,లయమేవ=నాశమునే, కలయ=చేయుము.౩౮

తా. సూర్యవంశ ప్రకాశకుడవును, సీతాప్రాణ ప్రియుడవగునో రామా! నా సకలదుఃఖములం బారందోలుటకై నీపాదారవిందమును యెల్లపుడు తలవంచి నమస్కరింపుచున్నాను. ౩౮

శ్లో. దశముఖాద్రిభిదాకులిశాయితాఽఽ
శుగ విభో మిథిలేన్ద్రసుతాపతే
నిజజనావనదీక్షిత సన్తతం
రచయ మే చయ మేవ ముదాం హృది. ౩౯

వ్యా. దశముఖేతి॥ రచయ, మే, చయం, ఏవ, తిపదచ్ఛేదః॥ దశముఖ-ఏవ-అద్రిః - తస్య-భిదాయాం=భేదనే-కులిశాయితః=కులిశవదాచరితః-ఆశుగః - బాణః-యస్య-స-తథోక్త-మిథిలేన్ద్ర సుతా పతే, మే, హృది, ముదాం, చయం=సమూహమేవ, రచయ, అన్వయక్రమం వృత్తం పూర్వవత్. ౩౯

టీక. దశ....శుగ—దశముఖ=రావణుడనెడు, అద్రి=పర్వతమును, భిదా=బ్రద్దలుచేయుటయందు, కులిశాయిత=వజ్రాయుధమువలె నాచరించు, ఆశుగ=బాణముకలిగినట్టియు,మిథి....పతే=మిథిలేన్ద్ర=జనకమహారాజుయొక్క, సుతా=కూతురగు సీతాదేవియొక్క, పతే=పెనిమిటివైనట్టియు, నిజ....త—నిజజన=స్వజనులను, అవన=రక్షించుటయందు, దీక్షిత=నియమము గలిగినట్టి, విభో=ప్రభువగు శ్రీరామా, సన్తతం=ఎల్లపుడు, మే=నాయొక్క, హృది=హృదయమున, ముదాం=సంతోషములయొక్క, చయమేవ=సముదాయమునే, రచయ=కల్పింపుము. ౩౯

తా. స్పష్టము. ౩౯

శ్లో. దశరథాత్మజ రాక్షసకాననావలిదవానల పుష్కరలోచన
నిరుపమే భవదీయకథాసుధాసరసి కో రసికో న నిమజ్జతి. ౪౦

వ్యా. దశరథాత్మజేతి॥ భవదీయకథాసుధాసరసి, కః, రసికః, ఇతిపదచ్ఛేదః॥ రాక్షసా-ఏవ-కాననావలిః-తస్యాః-దవానల = దావాగ్నే, భవదీయకథైవ-సుధాసరః-తస్మిన్, కో, రసికో, ననిమజ్జతి, సర్వేరసికా నిమజ్జంతీత్యర్థః॥ అన్వయస్సుగమం. ౪౦

టీక. దశ...జ—దశరథ=దశరథునకు,ఆత్మజ=కుమారుడవైనట్టియు,రాక్షస...ల—రాక్షస=రక్కసులనే, కాననావలి=అరణ్యపఙ్క్తికి, దవానల=కార్చిచ్చువైనట్టియు, పుష్కరలోచన=తెల్లదామరలవంటి కన్నులుగల రామా, నిరుపమే=సమానములేని, భవ....సి—భవదీయ=నీదగు, కథా=కథయనెడు, సుధాసరసి=అమృతసరస్సునందు, కః=ఏ, రసికః=రసికుడు, న నిమజ్జతి=మునుగడు—రసికులందరును మునుగుదురే యనుట. ౪౦

తా. ఓరామా! చెవులకు మిగుల నానందముఁగూర్చు నీకథను రసికులగు జనులందరు ప్రేమతో విందురు. ౪౦

శ్లో. హృదయ శోకకరాన్ విషయాం స్త్యజ
న్నిశిచరాధిప సన్తమసా పహమ్
క మపి భాస్కర మాశ్రిత కల్పకం
స్మర సదా రసదానచణప్రథమ్. ౪౧

వ్యా. హృదయేతి॥ స్మర, సదా, రసదానచణప్రథ మితిపదచ్ఛేదః॥ నిశిచరాధిపో=రావణఏవ-సన్తమస=మన్ధకారః - తస్యాపహం=మోచకం, రసానాం=శృఙ్గారాదీనాం-దానేన-విత్తా-దానచణా-ప్రథా=ఖ్యాతి-ర్యస్య-తథోక్తం "భాస్కరపక్షే" రసదానేన=జలదానేన-విత్తా-రసదానచణా-ప్రథా-యస్య-తథోక్తం,కమపి,భాస్వరం, తత్వేనాధ్యవసితం రామమిత్యర్థః, అన్వయస్సుగమం. అతిశయోక్తి రూపకమఙ్గం. ౪౧

టీక. హే హృదయ=ఓమనసా! (త్వం=నీవు) శోకకరాన్=దుఃఖమునుచేయు, విషయాన్=శబ్దాదివిషయములను—సంగీత పుష్పమాల చందన వనితాదులననుట, త్యజన్=వదలుచు, నిశి....హం—నిశిచరాధిప=రావణుడనే, సంతమస=చీకటిని, అపహం=పోఁగొట్టి నటువంటిన్ని, రసదానచణప్రథం—రస=శృఙ్గారాది రసముల యొక్క, దాన=యిచ్చుటచేత, చణ=సమర్థమైన—గొప్పదైనయనుట, ప్రథం=కీర్తిగలిగినట్టియు (సూర్యపక్షమున, రస=జలముయొక్క, దాన=యిచ్చుటచేత, చణ=సమ

ర్థమైన, (ప్రథం=కీర్తిగల,) ఆశ్రితకల్పకం=ఆశ్రితులకు కల్పవృక్షమైనట్టియు—భక్తుల సకలకామితముల నిచ్చువాడనుట, కమపి=అవాఙ్మానస గోచరుడైన, భాస్కరం=సూర్యుని (శ్రీరాముని) సదా=ఎల్లప్పుడును, స్మర=స్మరింపుము. ౪౧

తా. ఓమనసా! శబ్దాదివిషయములు మొదట సుఖకరములుగా కనుపించినను చివరకు మిక్కిలి దుఃఖకరములు గాన వానియం దభిలాష నువదలి, రావణుడను చీకటిని రూపుమాపినట్టియు, శృఙ్గారాది నవరసములఁ గనుపరచుటయందు నిపుణుడైనట్టియు, భక్తుల కోరికల నీడేర్చునట్టియు, వనిర్వాచ్యుడైనట్టియు, తేజస్స్వరూపుడగు శ్రీరాముని దలచుము. ౪౧

శ్లో. జనకభూమిపతిప్రియనందినీ
హృదయచోర మఘౌఘనివారణమ్
క మపి సాప్య పరాధకృతి స్వకే
జ్యపరుషం పరుషం విమతవ్రజే. ౪౨

వ్యా. జనకేతి॥ అప రుషం, పరుషం, ఇతిపదచ్ఛేదః॥ అపరాధకారిణ్యపి-స్వకే, జనే, అపగతా-రుట్-యస్మాత్తం-క్షమమాణమితియావత్, విమతవ్రజే, పరుషం, కమపి, రామమిత్యర్థః. అన్యత్సుగమం. ౪౨

టీక. జనక...చోరం—జనకభూమిపతి=జనకమహారాజుయొక్క, ప్రియనన్దినీ=ముద్దుకూతురగు సీతయొక్క, హృదయ=మనస్సుకు, చోరం=దొంగయైనట్టియు—మనస్సు నాకర్షించువాడైనట్టియు ననుట, అఘౌఘనివారణం=పాపసమూహములను పోఁగొట్టునట్టియు, అపరాధకృతి అపి=తప్పులఁజేసినదైనను, స్వకే=స్వకీయమైన, జనే=జనమందు—భక్తసమూహమందనుట, అపరుషం=పోయిన కోపముగలవాడును—కోపగించనివాడనుట. విమతవ్రజే=శత్రుసమూహమందు, పరుషం=కఠినుడైనట్టియు, దండించువాడైనట్టియు ననుట, కమపి=అనిర్వాచ్యుడగు రాముని, నౌమి=నమస్కరించుచున్నాను. ౪౨

తా. సీతాదేవి మనస్సున కింపైనట్టియు, సకలదోషముల పోఁగొట్టునట్టియు, భక్తులయం దెన్నిదోషములుండినను విచారించక రక్షించునట్టియు, శత్రుసమూహమును కఠినముగా శిక్షించునట్టియు, అవాఙ్మానస గోచరుడైన శ్రీరాముని నమస్కరించుచున్నాను. ౪౨

శ్లో. హృదయ కోపి పుమాన్ పరిశీల్యతాం
ప్రతికలం భవతా స్వహి (సుఖ) తైషిణా

రిపుజయాయ శరాసనదీక్షితో
మహిమవాన్ హిమవానివ ధైర్యవాన్. ౮౩

వ్యా. హృదయేతి॥ మహిమవాన్, హిమవా నితిపదచ్ఛేదః॥ హే హృదయ, స్వహితైషిణా, భవతా, రిపుజయాయ, మహిమవాన్ = మాహాత్మ్యవాన్, కోపి, పుమాన్, రామ ఇత్యర్థః, పరిశీల్యతాం చిన్త్యతాం. అన్యత్సుగమం. ౮౩

టీక. హే హృదయ = ఓమనసా, స్వహితైషిణా-స్వ = నీయొక్క, హిత = మంచిని, ఏషిణా = కోరుచుండెడి, (సుఖైషిణా—సుఖమును కోరుచుండెడి, యని పాఠాంతరము) భవతా = నీచేత, ప్రతిఫలం = ఎల్లప్పుడు, రిపుజయాయ = శత్రువుల జయించుటకై, శరాసనదీక్షితః = ధనుస్సున దీక్షఁజేసినట్టియు,—వినుకర విల్లును ధరించినట్టియు యనుట, హిమవాన్ ఇవ = హిమాలయ పర్వతమువలె, ధైర్యవాన్ = ధైర్యముఁగలిగినట్టియు, మహిమవాన్ = మాహాత్మ్యముఁగలిగినట్టియు, కోపి = ఒకానొక, పుమాన్ = పురుషుడు (శ్రీరామమూర్తి) పరిశీల్యతాం = విచారించఁబడుఁగాక—ధ్యానించఁబడుఁగాక యనుట. ౮౩

తా. స్పష్టము. ౮౩

శ్లో. జనకభూమిపతే ర్దుహితు ర్గళ
స్ఫురితమఙ్గళసూత్ర సుజీవితం
పరిచినోమి మహః కిమపి స్వయం
శుభయశో భయశోకనివారణమ్. ౮౪

వ్యా. జనకేతి॥ శుభయశః, భయ శోక నివారణ మితి పదచ్ఛేదః॥ గళేస్ఫురితస్య-మఙ్గళసూత్రస్య = మాఙ్గల్యతన్తోః-సుజీవితం = ప్రాణభృతం, కిమపి, మహః = తేజః, తత్త్వేనాధ్యవసితంరామం, స్వయం, పరిచినోమి, ధ్యాయామీత్యర్థః. అన్యత్సుగమం. అతిశయోక్తిః. ౮౪

టీక. జనకభూమిపతేః = జనకమహారాజుయొక్క, దుహితుః = కూతురగు సీతయొక్క, గళ...తం—గళే = కణ్ఠమున, స్ఫురిత = రాజిల్లుచున్న, మఙ్గళసూత్ర = మఙ్గళసూత్రమునకు, సుజీవితం = ముఖ్యప్రాణాధారమును, శుభయశః = శుభకీర్తికలదియును, భయ...ణం—భయ = భయమును, శోక = దుఃఖమును, నివారణం = పోఁగొట్టునదియు, కిమపి = అనిర్వాచ్యమైన, మహః = తేజస్సును, (శ్రీ [illegible]) (అహం = నేను)

స్వయం=స్వయముగా, పరిచినోమి=అభ్యసించుచున్నాను—ఉపాసించుచున్నా ననుట. ౪౪

తా. సుగమము. ౪౪

శ్లో. చరణధూళిలవేన ససర్జ య
శ్చరణలోచనసారసలోచనామ్
అనుపమః పురుషో హృది సన్తతం
లసతు మే స తు మేఘసమద్యుతిః. ౪౫

వ్యా. చరణ ధూళిరితి॥ లసతు మే సః తు ఇతిపదచ్ఛేదః॥ యః, చరణధూళిలవేన, చరణలోచనస్య=గౌతమస్య-సారసలోచనా=మహల్యాం, ససర్జ=సృష్టవాన్. అన్యత్సుగమం. ౪౫

టీక. యః=ఏపురుషుడు, చరణధూళిలవేన=పాదపరాగలేశముచేత, చరణ...నాం—చరణలోచన=పాదమున కన్నుగల గౌతమమునియొక్క, సారసలోచనాం=భార్యయైన యహల్యను, ససర్జ=పుట్టించెనో; మేఘసమద్యుతిః=మేఘమువలె నీలవర్ణుడై నట్టియు, అనుపమః=ఉపమానములేని, సః=ఆ, పురుషః తు=పురుషుడు (శ్రీరాముడు) అయితే, మే=నాయొక్క, హృది=చిత్తమున, లసతు=ప్రకాశించుగాక. ౪౫

తా. స్పష్టము. ౪౫

శ్లో. నవపయోదకచాకచిచుఞ్చుభా
స్స్మరణమాత్రనిబర్హితదుష్కృతిః
వ్రజతు మే జనకాత్మజయా గృహీ
శరణతాం రణతాణ్డవితాయుధః. ౪౬

వ్యా. నవేతి॥ శరణతాం, రణతాణ్డవితాయుధ ఇతిపదచ్ఛేదః॥ నవపయోదైః-కచాకచిచుఞ్చుః-కచగ్రహణయుద్ధేన విత్తా=ప్రసిద్ధా-కచాకచిచుఞ్చుః-భా=శోభా-యస్య-తథోక్తః, రణేతాణ్డవితం-ఆయుధం=చాపం-యేనసః, జనకాత్మజయా, గృహీ=గృహస్థః, జానకీపతిరిత్యర్థః మే శరణతాం=రక్షకతాం-వ్రజతు, అన్యత్సుగమం. ౪౬

టీక. నవ...భాః—నవ=క్రొత్తయైన, పయోద=మేఘములతో, కచాకచి=జుట్టుపట్టి పోరాడుటచేత, [illegible]చుఞ్చు=ప్రసిద్ధమైన, భాః=కాన్తిగలిగినట్టియు, స్మరణ....తః—స్మరణమాత్ర=[illegible]...చేతనే, నిబర్హిత=పోగొట్టబడిన, దుష్కృతః=పాపము

లంకలిగినట్టియు, రణతాణ్డవితాయుధః = యుద్ధమున నాట్యముచేయుచుండెడు ధనుర్బాణములు గలిగినట్టియు, జనకాత్మజయా = సీతాదేవిచేత, గృహీ = గృహస్థుడైన, (శ్రీరాముడు) మే = నాకు, శరణతాం = రక్షకుడగుటను, వ్రజతు = పొందుగాక. ౪౭

తా. స్పష్టము. ౪౭

శ్లో. దశరథక్షితిపాలబహూద్భవ
ప్రభవపుణ్యమహీరుహజం ఫలమ్
కిమపి భాతు సదా విపదర్ణవో
త్తరణకృ ద్రణకృత్తదశాననమ్. ౪౮

వ్యా. దశరథఇతి॥ విపదర్ణవోత్తరణకృత్, రణకృత్తదశానన, మితిపదచ్ఛేదః॥ దశరథక్షితిపాలస్య-బహూద్భవేషు = బహుజన్మసు-ప్రభవా = ఉత్పన్నా-త్పుణ్యాదేవ-మహీరుహా-జ్జాయతఇతితథోక్తం, రణే-కృత్త = ఛిన్నో-దశాననో-యేన-తత్తథోక్తం, కిమపి, ఫలం, రామఇత్యర్థః, భాతు, మమమనసీతిశేషః. అస్యత్సుగమం. అతిశయోక్తి రూపకమఙ్గం. ౪౮

టీక. దశరథ....రుహజం—దశరథక్షితిపాల = దశరథ మహారాజుయొక్క, బహు = అనేకములైన, ఉద్భవ = (పూర్వ) జన్మములయందు, ప్రభవ = కలిగిన, పుణ్య = పుణ్యమనెడు, మహీరుహ = వృక్షముకలన, జం = పుట్టినట్టియు, విపదర్ణ....కృత్—విపత్ = ఆపదలనెడి, అర్ణవ = సముద్రమునుండి, (భక్తులను) ఉత్తరణకృత్ = దాటించుచున్నట్టియు, రణ...నం, రణ = యుద్ధమునందు, కృత్త = తెగఁగొట్టఁబడిన, దశాననం = రావణుడు కలిగినట్టియు, కిమపి = అనిర్వాచ్యమైన, ఫలం = పండు, సదా = ఎల్లపుడు (మమ = నాయొక్క, మనసి = మనస్సునందు) భాతు = ప్రకాశించుఁగాక. ౪౮

తా. స్పష్టము. ౪౮

శ్లో. ఖరముఖాశరఖణ్డనకృచ్ఛరాం
పరతరాం పరత స్సకృపాం కలామ్
అనుకలం స్మర మానస హేశిరో
వినమతాం నమతాం దురితాపహామ్. ౪౯

వ్యా. ఖరముఖేతి॥ వినమతాం, నమతా, మితిపదచ్ఛేదః॥ హేమానస, ఖరముఖానాం-ఆశరాణాం-ఖణ్డనం-కరోతీతి-ఖరముఖాశర ఖణ్డనకృత్-శరః-యస్యాః-స్తథో

స్తాం, సకృపాం, పరతః పరతరాం, కలాం, అనుకలం, స్మర, హేశిరః, నమతాం, దురితాపహాం=పాపహారిణీం, తాం, కలాం, రామమిత్యర్థః, వినమ=నమస్కురు, ప్రేయోలంకారః. ౪౮

టీక. హేమానస=ఓ చిత్తమా. ఖర...రాం—ఖరముఖ=ఖరాసురుడు మొదలుగాగల, ఆశర=రక్కసులయొక్క, ఖణ్డన=తెగఁగొట్టుటను, కృత్=చేసిన, శరాం=బాణములు కలిగినట్టియు, పరతః=ప్రకృతికంటె, పరతరాం=గొప్పదైనదియు, సకృపాం=దయతోఁగూడినట్టి, కలాం=తేజస్సును, అనుకలం=ఎల్లప్పుడును, స్మర=స్మరింపుము. హేశిరః=ఓశిరమా, నమతాం=నమస్కరించు వారలయొక్క, దురితాపహాం=పాపములఁ బోఁగొట్టునట్టి, తాం=ఆకలను (రాముని,) వినమ=నమస్కరించుము. ౪౮

తా. స్పష్టము. ౪౮

శ్లో. హృదయ చిన్తయ దాశరథిం వినా౽
భ్యుదయహేతు రహో న పర స్సురః
అనిలసూను రతీవ నిషేవితుం
న చకమే చ క మేధితసన్మతిః. ౪౯

వ్యా. హృదయేతి॥ సః చకమే చ కం ఏధితసన్మతి రితిపదచ్ఛేదః॥ హేహృదయ, చిన్తయ=విచారయ, సారాసారమితి శేషః, దాశరథిం వినా, అభ్యుదయహేతుః, పరః, స్సురో, న, అహో=హర్షే, ఏధితా=వృద్ధింగతా, సన్మతి-ర్యస్య-తథోక్తః, సః, అనిలసూనుశ్చ, అతీవ-నిషేవితుం, కం, చకమే=కామయామాస? రామమేవ కామయామాసేత్యర్థః. ౪౯

టీక. హేహృదయ=ఓచిత్తమా! (సారాసారములను) చిన్తయ=విచారింపుము. దాశరథింవినా=రాముడు గాక, అభ్యుదయహేతుః=వృద్ధినిచేయువాఁడు, పరః=వేరయిన, సురః=దేవుఁడు, న=లేఁడు. అహో=ఎంతసంతోషము. (ఎందుచేత నిట్లు నిర్ణయించితివనగా, ఏధితసన్మతిః=వృద్ధిఁబొందిన మంచిబుద్ధిగల, సః=ప్రసిద్ధుడైన అనిలసూనుః×చ=ఆఞ్జనేయుడును, అతీవ=మిక్కిలి, నిషేవితుం=భజించుటకై, కం=ఎవనిని, చకమే=కోరెను? —రామునే కోరెనట. ౪౯

తా. ఓచిత్తమా! ఈప్రపంచమున, సర్వోత్తముడెవడో, కానివారెవరో, బాగుగ నాలోచింపుము. భక్తులకు సకలశ్రేయస్సుల నొసంగుటయందు రామునికంటె మఱియొకదేవుడు సమర్థుడుగాడు. ఎందుచేతనంటివా, మహాప్రాజ్ఞులలో నగ్రగణ్యుడగు శ్రీమదాఞ్జనేయుడుకూడ శ్రీరామమూర్తినే యెల్లపుడు సేవించుచుండెను గదా?. ౪౯

శ్లో. శరణ మాకలయామ్య హమేవ తం
శరనిపాతితతాటక మఞ్జసా
దశముఖాఽహతయే వినుతః క్షితా
వజని యోఽజనియోగపరైః సురైః. ౫౦

వ్యా. శరణమితి॥ అజని, యః, అజ నియోగ పరైః, ఇతిపదచ్ఛేదః॥ అహం, శరనిపాతిత తాటకం, తం, రామమేవ, అఞ్జసా, శరణ మాకలయామి, యః శ్రీరామః, అజస్య=బ్రహ్మణః-నియోగే-పరైః=రాసక్తైః, సురైః, దశముఖాఽహతయే=రావణ వధాయ, వినుతస్సన్, క్షితౌ, అజని=ఆవిర్బభూవ. ౫౦

టీక. యః=ఏరాముడు, అజ....పరైః—అజ=బ్రహ్మయొక్క, నియోగ=ఆజ్ఞయందు, పరైః=ఆసక్తులైన—బ్రహ్మయాజ్ఞ ననుసరించినయనుట సురైః=దేవతలచే. దశ...యే—దశముఖ=రావణునియొక్క, ఆహతయే=చంపుటకొఱకు, వినుతస్సన్=కొనియాడఁబడినవాడై, క్షితౌ=భూమియందు, అజని=పుట్టెనో, శర...కం=శర=బాణముచే, నిపాతిత=పడఁగొట్టబడిన, తాటకం=తాటక కలిగినటువంటి, తమేవ=ఆ రామునే, అహం=నేను, అఞ్జసా=తొందరగా, శరణం=రక్షకునిగా, ఆకలయామి=పొందుచున్నాను. ౫౦

తా. దేవతలందరు గుమిగూడి బ్రహ్మతోఁ దమకు రావణునివలన కలిగిన బాధలఁ దెలుపగా నతడు శ్రీమన్నారాయణుడే రావణుని వధింప సమర్థుడని యుపదేశింప వారలందరు శ్రీ మహావిష్ణువునుకూర్చి రావణుని వధింపుమని వేడుకొనగా భూమియందు శ్రీరామరూపమున నవతరించి సకలరాక్షసులఁ దునుమాడిన పరమపురుషుని నే రక్షకునిగా పొందుచున్నాను. ౫౦

శ్లో. స్ఫురతు మే హృది సన్తత మాదరా
న్మరతకాభతను ర్మహతీ కలా
కరతలే దధతీ దృఢకార్ముకం
సశర మాశరమానవివారణీ. ౫౧

వ్యా. స్ఫురత్వితి॥ సశరం, ఆశర మాన నివారణీ తిపదచ్ఛేదః। మరతకాభా=మరతకమణిశోభా-తను-ర్యస్యాః-స్యా-తథోక్తా, ఆశరాణాం=రక్షసాం, మానం=చిత్తస్థత్యం-నివారయతీతి-తథోక్తా-చ, మహతీ, కలా, తత్వైనాధ్యవసితో రామః, మే, హృది, స్ఫురతు. అన్యత్సుగమం. ౫౧

టీక. మరతకాభతనుః = గరుడపచ్చ కాంతివంటి శరీరకాంతిఁగలిగినట్టివాఁడు, కరతలే = హస్తప్రదేశమున, సశరం = బాణముతోఁగూడిన, దృఢకార్ముకం = గట్టివిల్లును, దధతీ = ధరించుచున్నట్టివాఁడు, ఆశర...ణీ—ఆశర = రాక్షసులయొక్క, మాన = గర్వమును, నివారిణీ = పోఁగొట్టిన, మహతీ = గొప్పదియగు, కలా = తేజస్సు, సతతం = ఎల్లపుడు, ఆదరాత్ = ప్రేమవలన, మే = నాయొక్క, హృది = హృదయమున, స్ఫురతు = ప్రకాశించుఁగాక. ౫౧

తా. స్పష్టము. ౫౧

శ్లో. కలితసేతు రుదన్వతి వానరైః
ప్రథితకీర్తి రశేషజగత్స్వపి
అవతు కోపి శరాసనపణ్డితో
జయతి యో యతియోగిభిరర్చితః. ౫౨

వ్యా. కలితేతి॥ యః, యతియోగిభి, రితి, పదచ్ఛేదః॥ యః, శ్రీరామః, యతయశ్చ-యోగినశ్చ-తైః, అర్చితః = పూజితస్సన్, జయతి, ఉక్త విశేషణ విశిష్టః కోపి, శరాసనపణ్డితః = కోదణ్డరామ ఇత్యర్థః, అవతు. అస్మానితి శేషః. ౫౨

టీక. యః = ఏ శ్రీరాముడు, ఉదన్వతి = సముద్రమున, వానరైః = వానరులచేత, కలితసేతుః = కట్టఁబడినసేతువు కలిగినట్టియు, అశేషజగత్సు × అపి = సమస్తలోకముల యందును, ప్రథితకీర్తిః = గొల్లడిదైన కీర్తిఁగలిగినట్టివాఁడు, యతియోగిభిః = యతులచేతను, యోగులచేతను, అర్చితః = పూజించబడినవాఁడై, జయతి = సర్వోత్కర్షచేఁ ప్రకాశించుచున్నాడో, కోపి = అనిర్వాచ్యుఁడైన, శరాసనపణ్డితః = ధనుర్విద్యాపారఙ్గతుడు (కోదణ్డరాముడు) (అస్మాన్ = మమ్ములను) అవతు = రక్షించుఁగాక. ౫౨

తా. స్పష్టము. ౫౨

శ్లో. హృదయ ముఝ్ఝ విచార మసంశయం
శమపి పూరుష మేవ విచిన్తయ
ఝడితి యేన పదా తరతా ఒర్ణవం
క్రమహతా మహతా రజనీచరాః. ౫౩

వ్యా. హృదయేతి॥ క్రమహతాః మహతా ఇతిపదచ్ఛేదః॥ పదా = పాదేన, అర్ణవం = సముద్రం, తరతా మహతా యేన శ్రీరామేణ రజనీచరాః క్రమేణ హతాః. అన్యత్సుగమం. ౫౩

టీక. హృదయ = ఓచిత్తమా. విచారం = దిగులును, ముఞ్చ = విడువుము. ఝడితి = వేగముగా, పదా = పాదముచేత, అర్ణవం = సముద్రమును, తరతా = దాటినట్టియు, మహాత్మా = మహాత్ముడగు, యేన = ఏ శ్రీరామునిచేత, రజనీచరాః = రాక్షసులు, క్రమహతాః = వరుసగాఁ జంపఁబడిరో, కమపి = అనిర్వాచ్యుడైన, (తం = ఆ) పూరుషమేవ = పురుషునే (రాముని) అసంశయం = సందేహములేకుండునట్లుగా, విచిన్తయ = ధ్యానించుము. ౫౩

తా. ఓమనసా! నీవు సంసార సముద్రము నెట్లు దాటుదునా యని దిగులుపడక కాలితో సముద్రము నవలీలగా దాటి సకలరాక్షసులఁ జంపిన శ్రీరాముని ధ్యానింపుము.

శ్లో. రఘుపతే భవతో గుణవర్ణనై
ర్విరహితా విమలాఽపి సరస్వతీ
భవతి హన్త విభో ఖలు నిష్ఫలా
కవిజనే విజనే శశికాన్తివత్. ౫౪

వ్యా. రఘుపత ఇతి॥ కవిజనే విజనే ఇతిపదచ్ఛేదః॥ విజనే = నిర్జనస్థలే-వన ఇత్యర్థః, శశికాన్తివత్ = చన్ద్రికేవ వాగుదయస్య శ్రీరామగుణవర్ణనాదేవ సాఫల్య మిత్యర్థః, అన్యత్సుగమం. ౫౪

టీక. విభో = ప్రభువగు, హే రఘుపతే = ఓరామా, భవతః = నీయొక్క, గుణవర్ణనైః = గుణవర్ణనములచే, విరహితా = శూన్యమైన, సరస్వతీ = (కవి) వాక్యము, విమలాపి = మంచిదైనను, విజనే = అరణ్యమున, శశికాన్తివత్ = వెన్నెలవలె, కవిజనే = కవిజనమునందు, నిష్ఫలా = ప్రయోజనములేనిది, భవతిఖలు = అగుచున్నదిగదా, హన్త = ఆశ్చర్య. ౫౪

తా. రఘుపతీ! లోకమున శబ్దార్థాలఙ్కారయుక్తముగఁ బ్రబన్ధముల నెన్నిరేని యొనర్పనేర్పుగలవారైనను, నిన్నుఁ గొనియాడడేని వానివాక్కు అడవియందు వెన్నెల వలె నుపయోగములేనిదగును. ౫౪

శ్లో. ధ్యాయేమ సదా రామం
భగవన్తం సుగుణ సంపదారామమ్
సంరక్షితమఘవన్తం
పాయా త్కృపయా స మాం స్వ మఘవన్తమ్. ౫౫

వ్యా. ధ్యాయామీతి॥ సుగుణసంపదః = శోభనగుణసభాయాః-ఆరామం-ఆకరమిత్యర్థః, సంరక్షితో-మఘవా = నిర్జరాధిపో యేనతం, భగవన్తం రామం సదా ధ్యాయేమ. సరామః అఘవన్తం = పాపినం, స్వం = స్వకీయం, మాం కృపయా పాయాత్, ఆర్యాఛేదః. ౫౫

టీక. (వయం = మేము) సుగుణ....మం—సుగుణ = సుగుణములయొక్క, సంపత్ = సభకు—గుంపునకనుట, ఆరామం = తోటలైనట్టి సదనుడు, సంరక్షిత మఘవన్తం = రక్షింపబడిన యింద్రుడు కలిగినట్టి వాడు, భగవన్తం = షడ్గుణైశ్వర్య సంపన్నుడైన, రామం = శ్రీరాముని, సదా = ఎప్పుడు, ధ్యాయేమ = ధ్యానించెదము, సః = ఆ రాముడు, అఘవన్తం = పాపిష్ఠుడనైనట్టి వాని, స్వం = తనవాడనయిన, మాం = నన్ను, కృపయా = కృపచేత, పాయాత్ = కాపాడుంగాక. ౫౫

తా. స్పష్టము. ౫౫

శ్లో. దశముఖవిమతో దేవో
హేరిపవస్సాద్ర్ధ్న కామతోదే వః
సుహృదో రామో దేవ
ప్రభు రాస్తే స న్తతం ప్రమోదే వః. ౫౬.

వ్యా. దశముఖేతి॥ హేరిపవః దశముఖస్య-విమత = శత్రుః, వః నికామతోదే = అధికవ్యధాయాం, స్యాత్ హేసుహృదః వః ప్రమోదే సన్తతం దేవప్రభుః రామ ఆస్తే. ౫౬

టీక. హేరిపవః = ఓశత్రువులారా! దశ....తః—దశముఖ = రావణునకు, విమతః = విరోధియైన, దేవః = దేవుడు, (రాముడు) వః = మీకు, నికామతోదే = అధికవ్యథయందు—మిక్కిలి బాధించువిషయమై యనుట, స్యాత్ = అగుంగాక, హేసుహృదః = ఓ మిత్రులారా, దేవప్రభుః = దేవదేవుడయిన, రామః = రాముడు, వః = మీయొక్క, ప్రమోదే = ఆనన్దము విషయమై, సన్తతం = ఎల్లపుడును, ఆస్తే = ఉన్నాడు. ౫౬

తా. స్పష్టము. ౫౬

శ్లో. కోసలతనయాబ్జ-మల
బ్జ-తవాః జితవా న్ముఖశ్రియాం కమలమ్
జయతి స ఏకో దణ్డం
కలయన్ద్విమతాం విధృత్య కోదణ్డమ్. ౫౭

వ్యా. కోసలతనయేతి॥ కోసలతనయాయాః = కౌసల్యాయాః, అఙ్కం = ఉత్సఙ్గం, అలఙ్కృతవాన్, తస్యాశ్శిశుత్వాదితిభావః ముఖశ్రియాం = ముఖశోభావిషయే కమలం జితవాన్, కోదణ్డం విధృత్య ద్విషతాం దణ్డం కలయన్ ఏకః = అనిర్వచనీయః, స రామః జయతి. ౫౭

టీక. కోసల...కం—కోసలతనయా = కౌసల్యాదేవియొక్క, అఙ్కం = తొడను, అలఙ్కృతవాన్ = అలంకరించినట్టియు—ఆమెకు శిశువగుటచేత ననిభావము. ముఖశ్రియాం = ముఖకాన్తివిషయమై, కమలం = పద్మమును, జితవాన్ = జయించినట్టియు, కోదణ్డం = ధనుస్సును, విధృత్య = ధరించి, ద్విషతాం = శత్రువులకు, దణ్డం = శిక్షను, కలయన్ = చేయుచున్నట్టియు, ఏకః = అద్వితీయుడైన, సః = ఆరాముడు, జయతి = సర్వోత్కర్షయిడై యున్నాడు. ౫౭

తా. స్పష్టము. ౫౭

శ్లో. విద్రావణకృద్ద్విషతాం
విద్రావణకృత్స్నగర్వహరణస్య
సుతరామభద్రశమనే
దశరథసుత రామభద్ర ఏవ గతిః. ౫౮

వ్యా. విద్రావణకృదితి॥ ద్విషతాం విద్రావణం = పలాయనం కరోతీతి విద్రావణకృత్, రావణస్య-కృత్స్న = సమస్త-రూ-గర్వ-స్తస్య-హరణస్య, విత్ = వేత్తా, దశరథసుతః-రామభద్రఏవ-సుతరాం = నిశ్చయం యథాతథా, అభద్రశమనే = అమఙ్గళనివారణే, గతిః, అస్మాకమితి శేషః. ౫౮

టీక. ద్విషతాం = శత్రువులకు, విద్రావణకృత్ = భయమును చేయునట్టియు, రావణ...స్య—రావణ = రావణునియొక్క, కృత్స్న = సమస్తమైన, గర్వ = గర్వముయొక్క, హరణస్య = హరించుటయొక్క—హరించుటనుటు, విత్ = తెలిసినట్టియు, దశరథసుత రామభద్రఏవ = దశరథపుత్రుడగు రాముడే, (అస్మాకం = మాకు) సుతరాం = మిక్కిలి, అభద్రశమనే = అమఙ్గళములను పోగొట్టుటయందు, గతిః = ఆధారము. ౫౮

తా. స్పష్టము. ౫౮

శ్లో. జనకజయా వలరిపుజ
జనకజయా దాస్తయా పునస్సత్యా

వసుధారాజ్యం ప్రాప్తో
వసుధారాం మే తనోతు రఘువీరః ౫౯

జనకేతి॥ వలరిపుజితః = ఇన్ద్రజితః, రాజనకో-రావణ-స్తస్య-జయాత్, పునః ఆప్తయా = ప్రాప్తయా, సత్యా = పతివ్రతయా, జనకజయా = సీతయా, వసుధాయాః = క్షోణ్యాః, రాజ్యం = రాజత్వం, ప్రాప్తా రఘువీరః మే వసుధారాం కనకవర్షం తనోతు.

టీక. వల....త్ — వలరిపుజిత్ = ఇంద్రజిత్తుయొక్క, జనక = తండ్రియగు రావణునియొక్క, జయాత్ = జయమువలన, పునః = తిరిగి, ఆప్తయా = పొందఁబడినట్టియు, సత్యా = పతివ్రతయగు, జనకజయా = సీతతో, వసుధారాజ్యం = భూమికి ప్రభుత్వమును ప్రాప్తః = పొందిన, రఘువీరః = రఘుశ్రేష్ఠుడు, మే = నాకు, వసుధారాం = ధనవర్షమును తనోతు = చేయుఁగాక. ౫౯

తా. స్పష్టము. ౫౯

శ్లో. హర్షం హృది యో గాధే
రాత్మభువో ఽధాదృషి ప్రియో ఽగాధే
సవరక్షీ రక్షతు మాం
స వరక్షీరక్షపేశ సితకీర్తిః. ౬౦

వ్యా. హర్షమితి॥ యః వరక్షీరంచ క్షపేశశ్చ తథోక్తౌ-తద్వత్సితా-కీర్తి-ర్యస్య-సతథోక్తః, సవరక్షీ = యాగగోప్తా, స రామః మాం రక్షతు. ౬౦

టీక. ఋషిప్రియః = ఋషులకిష్టుడైన, యః = ఏరాముడు, గాధేః = గాధియను ఋషియొక్క, ఆత్మభువః = కుమారుడైనవిశ్వామిత్రునియొక్క, అగాధే = గంభీరమైన, హృది = హృదయమున, హర్షం = సన్తోషమును, అధాత్ = చేసెనో, వర....కీర్తిః — వర = శ్రేష్ఠమైన, క్షీర = పాలవలెను, క్షపేశ = చంద్రునివలెను, సిత = తెల్లనైన, కీర్తిః = కీర్తికలిగినట్టియు, సవరక్షీ = యజ్ఞరక్షకుడగు, సః = ఆరాముడు, మాం = నన్ను, రక్షతు = కాపాడుఁగాక. ౬౦

తా. స్పష్టము. ౬౦

శ్లో. అధరే మహితారుణ్యామ్
క్షమాసుతాయాం కృతార్థతారుణ్యామ్

మనసా త మనుసరామః

క్షేమం కురుతే సదా నను స రామః. ౬౧

వ్యా. అధరఇతి॥ అధరే, మహితం-అరుణ్యం = అరుణత్వం-యస్య-తం-తథోక్తం, క్షమానుతాయాం = సీతాయాం, కృతార్థం = సార్థకం-తారుణ్యం = యౌవనం-యస్య-తం-తథోక్తం, తం రామం మనసా అనుసరామః = ధ్యాయామఇత్యర్థః, స రామః సదా క్షేమం కురుతేనను. ౬౧

టీక. అధరే = పెదవియందు, మహి...ణ్యం—మహిత = పూజ్యమైన, అధికమైన యనుట, అరుణ్యం = ఎఱుపు కలిగినట్టియు, క్షమానుతాయాం = సీతాదేవియందు, కృతార్థ...ణ్యం—కృతార్థ = సఫలమైన, తారుణ్యం = యౌవనము కలిగినటువంటి, తం = ఆరాముని, మనసా = మనస్సుచేత, అనుసరామః = అనుసరించుచున్నాము, సః = ఆ, రామః = రాముడు, (నః = మాకు) సదా = ఎల్లప్పుడును, క్షేమం = క్షేమమును, కురుతేనను = చేయుచున్నాడుగదా. ౬౧

తా. స్పష్టము. ౬౧

శ్లో. దేవా య దేవా యతభక్తయ స్స

మోదా నమోదానకృతో ఒర్చయన్తి

రామాభిరామాభిధ మేత దోజః

పాయా దపాయా దఖిలా త్సదా నః. ౬౨

వ్యా. దేవాఇతి॥ ఆయతా = అధికా-భక్తిర్యేషాం-తే-తథోక్తాః, సమోదాః = సన్తోషసహితాః, దేవాః నమోదానకృతః (స్సంతః) యదేత ఓజః తత్త్వసాక్యవసితం రామమిత్యర్థః, అర్చయన్తి రామఇతి-యా-అభిరామా-అభిధా-యస్య-త-త్తథోక్తం, ఏతదోజః సదా నః = అస్మాకం, అఖిలాత్ అపాయాత్ పాయాత్ = రక్షేత్, ఇంద్రవజ్రా. ౬౨

టీక. ఆయతభక్తయః—ఆయత = అధికమైన, భక్తయః = భక్తికలిగినట్టియు, సమోదాః = సంతోషముతోఁగూడినట్టి, దేవాః = దేవతలు, నమో....తః—నమః = నమస్కారముయొక్క, దాన = ఇచ్చుటను, కృతః (సన్తః) చేసినవారలగుచు, యదేవ = ఏతేజస్సునే (రామునేయనుట) అర్చయన్తి = పూజించుచున్నారో, రామా....ధం—రామ = రాముడనే, అభిరామ = మనోహరమైన, అభిధా = పేరుకలిగిన, ఏతత్ = ఈ,

ఓజః = బలము, సదా = ఎల్లప్పుడు, నః = మమ్ములను, అఖిలాత్ = సమస్తమైన, అపాయాత్ = అపాయమువలన, పాయాత్ = రక్షించుఁగాక. ౭౨

తా. స్పష్టము. ౭౨

శ్లో. మనసి మనసిజస్య వ్రీళసందాయిమూర్తిం
మహితమహితనూజావల్లభం భావయామః
య మిహ యమిహనూమా నీక్షతే ఽన్తర్గుహాయా
మఖిలమఖిలలాభై రధ్వరై రిజ్యతే యః. ౭౩

వ్యా. మనసీతి॥ మనసిజస్య = మన్మథస్య, మనసి, వ్రీళసందాయినీ-మూర్తి-ర్యస్య-తం-తథోక్తం, నిరతిశయ సౌన్దర్యవత్త్వాదితిభావః, మహితాయాః-మహితనూజాయాః = సీతాయాః-వల్లభం, భావయామః = ధ్యాయామ ఇత్యర్థః, ఇహ యం రామం, యమీ = యోగీచాసౌ-ప్రత్యగ్దృష్టిమత్త్వాదితిభావః, హనూమాంశ్చ-స-తథోక్తః, అన్తర్గుహాయాం = చిత్త ఇత్యర్థః, వీక్షతే యః అఖిలమఖిలలాభైః = స్సమస్తయజ్ఞశ్రేష్ఠైః, అధ్వరైః = ర్యాగైః, ఇజ్యతే యజనకర్మక్రియతే. మాలినీ. ౭౩

టీక. ఇహ = ఈలోకమున, యమిహనూమాన్ = యోగియగు హనుమన్తుడు, యం = ఎవనిని, అన్తర్గుహాయాం = గుహవంటి చిత్తమున, వీక్షతే = చూచుచున్నాఁడో, యః = ఎవఁడు, అఖిల....లాభైః—అఖిల = అందరైన, మఖి = యాజులలో, లలాభైః = ఉత్తములచేత (ఇదికర్త) అధ్వరైః = యజ్ఞములచేత, (ఇదికరణము) ఇజ్యతే = యజింపఁబడుచున్నాఁడో, మనసిజస్య = మన్మథునియొక్క, మనసి, చిత్తమునందు, వ్రీళ....ర్తిం—వ్రీళ = సిగ్గును, సందాయి, యిచ్చెడి,—కలుగఁజేసెడియనుట, మూర్తిం = శరీరముఁగలిగినట్టి, తం = ఆ, మహి...భం—మహిత = పూజ్యురాలగు, మహితనూజా = సీతాదేవికి, వల్లభం = భర్తయగు రాముని, వయం = మేము, భావయామః-ధ్యానించుచున్నాము. ౭౩

తా. ఈలోకమున యోగులలో నుత్తముడగు శ్రీమదాఞ్జనేయుడు లోపల బుద్ధి నేకాగ్రచిత్తమున నెవని ధ్యానించుచున్నాఁడో, షడఙ్గములతోఁగూడిన వేదముల నభ్యసించిన మహాత్ములు యజ్ఞములచే నెవ్వని నారాధించుచున్నారో, ఎవని సౌన్దర్యమునుచూచి మన్మథుఁడుకూడ సిగ్గునొందుచున్నాఁడో, పతివ్రతాశిరోమణియగు శ్రీసీతాదేవికి ప్రియుడగు నా శ్రీరాముని మేము ధ్యానించుచున్నాము. ౭౩

శ్లో. మహతే సదా మమ హతేన్ద్రవైరిణే
నతయో భవన్తు నతయోగిసంసదే

జనకాంక్షితార్థజనకాయ జానకీ
దయితాయ శశ్వ దయితాయ మేకులమ్. ౭౪

వ్యా. మహత ఇతి॥ హతః=ఇన్ద్రవైరీ-యేన-తథోక్తాయ, నతా-యోగిసంసత్-యస్య-తస్మై, జనకాంక్షితార్థజనకాయ మే కులం=వంశం (గృహంవా) అయితాయ=ప్రాప్తాయ-రక్షకత్వాదితి భావః, జానకీదయితాయ మమ నతయో భవన్తు. మఞ్జుభాషిణీవృత్తమ్. ౭౪

టీక. హతేన్ద్రవైరిణే=చంపఁబడిన యింద్రుని విరోధులుకలిగినట్టియు, నత...సే—నత=వంగిన, యోగి=యోగులయొక్క, సంసదే=సమూహముఁగలిగినట్టియు, జన...య—జన=జనులచే, కాంక్షిత=కోరఁబడిన, అర్థ=ప్రయోజనములను, జనకాయ=కలుగఁజేయువాడును, మే=నాయొక్క, కులం=వంశమును (గృహమును) అయితాయ=పొందినటువంటి—రక్షించుటకొఱకని భావము. మహతే=గొప్పవాడగు, జానకీదయితాయ=సీతాపతికొఱకు, సదా=ఎల్లప్పుడు, మమ=నాయొక్క, నతయః=నమస్కారములు, శశ్వత్=మాటిమాటికి, భవన్తు=అగుఁగాక. ౭౪

తా. స్పష్టము. ౭౪

శ్లో. తవ పరిచరణార్థై ర్నాథ కాలం నయామ
ప్రథితకరుణ భద్రం లోకయోః కిం నయామ
స్వజనదురితశాస్తా క స్తవ స్యాత్సమాన
స్త్వమివ జగతి శక్త్యా కః పుమాన్ భాసమానః. ౭౫

వ్యా. తవేతి॥ హే నాథ, తవ పరిచరణార్థైః=కైంకర్యార్థైః, కాలం=సమయం, నయామ=క్షిపామః, హే ప్రథితకరుణ, లోకయోః=ఇహలోకే-పరలోకేచ, భద్రం, నయామకిం=న ప్రాప్నవామకిం? ప్రాప్నవామేవేత్యర్థః, స్వజనానాం-దురిత శాస్తా=పాపశమనః, తవ సమానః కః స్యాత్? నకోపి త్వమివ జగతి శక్త్యా=సామర్థ్యేన, భాసమానః పుమాన్ కః? నకోపీత్యర్థః, మాలినీవృత్తమ్. ౭౫

టీక. హే నాథ=ఓనాథా (వయం=మేము) తవ=నీయొక్క, పరిచరణార్థైః=కైంకర్యాదులచేత, కాలం=కాలమును, నయామ=వెళ్ళించుచున్నాము. ప్రథితకరుణ=ప్రసిద్ధమైన దయగలవాడా! (కనుకనే) లోకయోః=ఇహపరలోకములయందు, భద్రం=శుభమును, నయామకిం=పొందమా యేమి—పొందుదుమనుట. స్వ...తా=స్వ=స్వకీయమైన, జన=జనముయొక్క, దురిత=పాపములయొక్క, శాస్తా=నాశము చేయు

యస్మై—పాపములఁబోఁగొట్టు విష్ణయస్మైయనుట, తవ = నీకు, సమానః = సమానుఁడు, కః = ఎవఁడు, స్యాత్ = అగును—ఎవఁడునుకాఁడనుట. త్వమివ = నీవలె, జగతి = ప్రపంచమునఁదు, శక్త్యా = సామర్థ్యముచేత, భాసమానః = ప్రకాశించెడు, పుమాన్ = పురుషుఁడు, కః = ఎవఁడు? ఎవఁడునులేఁడనుట. ౬౫

తా. ప్రభుఁడగురామా! మేమితరకార్యములను వదలి నీయర్చనాది కైంకర్యములచేతనే కాలముఁ గడుపఁదలఁచితిమి. నీవు దయాసముద్రుఁడవగుటవలన నిహపర లోకముల యందెల్లశుభముల నిస్సంశయముగఁ బొందఁగలము. ఎందువలన ననగా, భక్తుల పాపములఁ బారఁదోలువాఁడును అపరిమిత శక్తిగలవాఁడును, మఱియొకఁడు, నీవంటివాఁడు లేఁడు. ౬౫

శ్లో. మహితా మహితాభిమానశాన్త్యై
సతతం కామపి దేవతాం భజామః
పదజా పదజాతనేత్రదారాన్
జనయామాస హి రేణురేవ యస్యాః. ౬౬

వ్యా. మహితామితి॥ అహితానాం = శత్రూణాం, రావా అభిమానో = గర్వ-స్తస్య-శాన్త్యై = నివారణాయ, మహితాం = పూజితాం, కామప్య = నిర్వచనీయాం, దేవతాం = రామమిత్యర్థః, సతతం, భజామః, యస్యాః = రామస్యేత్యర్థః, పదే-జాయత-ఇతి-తథోక్తా, రేణు = ర్ధూళిః, పదజాతనేత్రస్య = గౌతమస్య, దారాన్ = కళత్రం, జనయామాస = ఉత్పాదయామాస, వసన్తమాలికావృత్తమ్. ౬౬

టీక. యస్యాః = ఏదేవత (రాముని) యొక్క, పదజా = పాదమునందుఁబుట్టిన, రేణురేవ = ధూళియే, పద...రాన్—పద = పాదమునందు, జాత = పుట్టిన, నేత్ర = కన్నుగల గౌతమునియొక్క, దారాన్ = భార్యయగు నహల్యను, జనయామాస = పుట్టించెనో—పూర్వరూపమును పొందించెనోయనుట, అహి....న్త్యై—(భక్తులచే) అహిత = శత్రువులయొక్క, అభిమాన = గర్వమునయొక్క, శాన్త్యై = నాశముకొఱకు, మహితాం = పూజింపఁబడిన, కామపి = ఒకానొక, దేవతాం = దేవతను (రాముని) సతతం = ఎల్లప్పుడును, భజామః = సేవించుచున్నాము. ౬౬

తా. ఎవని పాదధూళి, గౌతమపత్నియగు నహల్యకు శాపముఁబోఁగొట్టి పూర్వరూపము నిచ్చెనో, భక్తులు తమవిరోధుల గర్వము నణచుటకై యెవనిఁబూజించిరో, అవాఙ్మనస గోచరుఁడైన యారామదేవుని మేమెల్లప్పుడు భజించుచున్నాము. ౬౬

శ్లో. దినకరకులనాథే భూమిపుత్రీసనాథే
దశముఖపురభీమే సద్యశస్స్ఫారథే మే
హృదయ నివస రామే సార్థతాం వాసరా మే
దధతు స సుఖచిన్తారత్న మత్ర క్వ చిన్తా. ౯౮

వ్యా. దినకరేతి॥ హే హృదయ, దశముఖపురస్య = లఙ్కాయాః, తత్రస్థితజనస్యేతి యావత్, భీమే = భయంకరే, సత్ = విద్యమానం-యశః-స్ఫారథం-యస్మిన్-తస్మిన్, దధతు = ధారయన్తు సుఖస్య చిన్తారత్నం = చిన్తామణిః-సుఖదాతేత్యర్థః, అన్యత్సుగమం మాలినీవృత్తమ్. ౯౮

టీక. మే = నాయొక్క, హృదయ = ఓ మనసా. దిన...థే—దినకర = సూర్యుని యొక్క, కుల = వంశమునకు, నాథే = ప్రభువైనట్టియు, భూమిపుత్రీసనాథే = సీతతోఁ గూడినట్టియు, దశ....మే—దశముఖ = రావణునియొక్క, పుర = పట్టణమగు లంకకు—లంక యందలి జనులకని భావము, భీమే = భయంకరుడయినటువంటిన్ని, సద్యశస్స్ఫారథే = కీర్తియనెడు పరిమళము కలిగినట్టి, రామే = రామునియందు, నివస = ఉండుము—రాముఁ దలచుమనుట. (ఇందువలన) మే = నాయొక్క, వాసరాః = దినములు, సార్థతాం = సాఫల్యమును, దధతు = ధరించును. (ఎందుచేతనంటివేని) సః = ఆ రాముడు, సుఖచిన్తారత్నం—సుఖ = సుఖమునకు, చిన్తారత్నం = చిన్తామణి—సుఖముల నిచ్చువాడనుట, అత్ర = సుఖములనిచ్చువిషయమై, చిన్తా = విచారము, క్వ = ఎచ్చట—ఎక్కడను లేదనుట. ౯౮

తా. స్పష్టము. ౯౮

శ్లో. విదళితహరచాపః కోఽపి రతుస్సకోపః
స్మృతిహృతసరపాపః పూషవంశావనీపః
వసతు మనసి తాపవ్రాతశాన్త్యై ప్రతాప
ప్రజితదినకరో ఽపక్రాన్తదుర్హృత్క-రోపః. ౯౯

వ్యా. విదళితేతి॥ విదళితో = భఞ్జితః-హరస్య-చాపో-యేన-స.తథోక్తః, రతుస్స-స కోపః-సః, తథోక్తః, అపక్రాన్తాః = పలాయితాః-దుర్హృదః = శత్రవః-యస్మాత్-తస్మాత్-అపక్రాన్తదుర్హృత్కః-రోపః = బాణః-యస్య-స.తథోక్తః, కోపి, పూషవంశస్య-అవనీపో = రాజా-రామ ఇత్యర్థః, అన్యత్సుగమం. వృత్తం పూర్వవత్. ౯౯

టీక. విద...చాపః—విదళిత=బ్రద్దలు చేయఁబడిన, హర=ఈశ్వరునియొక్క, చాపః=విల్లుకలవాఁడును, రక్షస్సు కోపః=రక్కసులయందు కోపముతోఁగూడినవాఁడును, స్మృతి...పాపః—స్మృతి=తలచుటచేత, హృత=పోఁగొట్టబడిన, నర=మనుష్యులయొక్క, పాపః=పాపములుకలవాఁడును, ప్రతాప...కరః—ప్రతాప=ప్రతాపముచేత, ప్రజిత=జయింపఁబడిన, దినకరః=సూర్యుడుకలిగినట్టియు, అపక్రాన్త...రోపః—అపక్రాన్త=పరుగెత్తింపఁబడిన, దుర్హృత్క=శత్రువులుకల, రోపః=బాణముకలిగినట్టి—విరోధులను పరుగెత్తించిన బాణముకలవాఁడనుట, కోఽపి=ఒకానొక, భూపవంశావనీపః=సూర్యవంశపురాజగు రాముడు (మమ=నాయొక్క) మనసి=మనస్సునందు, తాప....స్త్రైః—తాప=సంతాపములయొక్క, వ్రాత=సమూహముయొక్క, శాస్త్రైః=శిక్షకుఁడగు, వసతు=ఉండుఁగాక. ౭౮

తా. స్పష్టము. ౭౮

శ్లో. కశ్చి న్మేఘః కలయతు మహాశీలతాయా లతాయా
వృద్ధిం తాపప్రశమనకృతాఽఽశ్వాసదాన స్సదా నః
బిభ్ర చ్చాపం నిహతవసుధారాత్యశరాణాం శరాణాం
మోక్తా కామం రచయతి ముదం నాకినాం కేకినాం యః. ౭౯

వ్యా. కశ్చిదితి॥ నః=అస్మాకం, సదా, తాపస్య=సన్తాపస్య-ఆధ్యాత్మికాది తాపత్రయస్యచ-ప్రశమనేన=అపనయనేన-కృతా - ఆశ్వాసదానం-యేన-స తథోక్తః, చాపం, బిభ్రత్, నిహతాః-యే-వసుధారయశ్చ-యే-ఆశరాశ్చ-రై-స్తథోక్తానాం, శరాణాం=బాణానాం-జలానాంచ, మోక్తా=మోచకః,యః-నాకినాం=దేవానామేవ-కేకినామితి-వ్యస్తరూపకం, ముదం=సన్తోషం, కామం=అధికం, రచయతి, తాదృశః కశ్చి త్స మేఘః తత్వేనాధ్యవసిత శ్రీరామః, మహాశీలతాయా-ఏవ-లతాయాః వృద్ధిం కలయతు రూపక సంకీర్ణా తిశయోక్తిః. మన్దాక్రాన్తావృత్తమ్. ౭౯

టీక. నః=మాకు, తాప...దానః—తాప=సన్తాపముయొక్క (ఆధ్యాత్మికాది తాపత్రయముయొక్క) ప్రశమన=పోఁగొట్టుటచేత, కృత=చేయఁబడిన, ఆశ్వాస=ఓదార్పుయొక్క, దానః=ఈవికలిగినట్టిన్ని, తాపములను పోఁగొట్టి మమ్ములనోదార్చుచున్నట్టియనుట, చాపం=ధనుస్సును, (ఇంద్రధనుస్సును) నిహత....రాణాం—నిహత=చంపఁబడినట్టియు, వసుధారి=భూమికి శత్రువులైనట్టి, ఆశరాణాం=రాక్షసులుకలిగిన, శరాణాం=బాణములయొక్క—బాణములననుట (జలములయొక్క—జలములననుట) మోక్తా=విడుచునట్టి, యః=ఏమేఘము (రాముడు) నాకినాం=దేవతలనే, కేకినాం=

చెమర్చునట్లు, కామం = మిక్కిలి, ముదం = సన్తోషమును, రచయతి = చేయుచున్నదో, (సః = అ) కశ్చిత్ = ఒకానొక, మేఘః = శ్రీరాముడను మేఘము, మహోశీలతాయాః = గొప్పసద్వృత్తి గలిగియుండుటయనే, లతాయాః = తీగయొక్క, వృద్ధిం = పెరుగుటను, కలయతు = చేయుఁగాక. ౭౯

తా. ఎల్లపుడు మాతాపములఁ బోఁగొట్టి యౌదార్యునట్టియు, ధనుస్సును (ఇంద్ర ధనుస్సును) ధరించినట్టియు, లోకకంటకులగు రాక్షసులఁ జంపుటకై బాణములఁ (జలములను) విడచునట్టియు, దేవతలనే చెమర్చునట్లు, సంతోషమును కలుగఁజేయు, అనిర్వాచ్యమైన శ్రీరామమేఘము గొప్పదియగు మంచితనమనే తీగయొక్క వృద్ధిని చేయుగాక. ౭౯

శ్లో. పాయా త్కాపి కలా కృతాఽనత మనోవాసా ఽధునా సాధునా
విశ్వాసేన సదా సమర్పితనమోవాకో ఽమలాం కోమలామ్
ప్రావృడ్వర్ధితతోయదప్రభతనుం ప్రత్యస్మి తాం సస్మితామ్
యా ఽఽసీద్రావణపౌరవర్గమనసా మత్రా ఽసకృ త్త్రాసకృత్. ౮౦

వ్యా. పాయాదితి॥ యా-అత్ర = భువి, అసకృత్ = పౌనః పున్యేన, రావణపౌరవర్గమనసాం, త్రాసకృత్ = భయకారిణీ, ఆసీత్ అధునా సాధునా విశ్వాసేన అమలాం కోమలాం ప్రావృషి = వర్షాకాలే-వర్ధితో-యః-స్తోయదః-తస్య-ప్రభేవ-ప్రభా-యస్యాః-స్తథోక్తా-తనుర్యస్యాః-స్తాదృశీం, సస్మితాం, కలాం-ప్రతి, సమర్పితః-నమోవాకః-నమస్కారః-యేన-సః-తథోక్తోఽస్మి, కృతః-అనతానాం = భక్తానాం-మనోవాసః-యయా-సా, కాపి, కలా-శ్రీరామరూపిణీత్యర్థః, పాయాత్.అస్మానితి శేషః శార్దూలవిక్రీడితమ్.

టీక. యా = ఏకల, అత్ర = ఈభూమియందు, అసకృత్ = అనేకపర్యాయములు, రావ...సాం = రావణ = రావణునియొక్క, పౌరవర్గ = పురజన సముదాయముయొక్క, మనసాం = మనస్సులకు, త్రాసకృత్ = భయమును చేయునది, ఆసీత్ = ఆయెనో, అధునా = ఇప్పుడు, సాధునా = మంచిదైన, విశ్వాసేన = నమ్మకముచేత, అమలాం = నిర్మలమైనట్టియు, కోమలాం = మృదువైన—అందమైనదనుట, ప్రావృట్...తనుం—ప్రావృట్ = వర్షాకాలమునందు, వర్ధిత = వృద్ధిపొందింపఁబడిన; తోయద = మేఘముయొక్క, ప్రభ = కాన్తివంటి కాన్తిగల, తనుం = శరీరముకలిగినట్టియు, సస్మితాం = చిఱునగవు కలిగినటువంటి, తాంప్రతి = అకలనుగూర్చి, సమ....వాకః—సమర్పిత = సమర్పింపఁబడిన, నమోవాకః = నమస్కారముకలవాడను, అస్మి = అగుచున్నాను. కృతా....వాసా—కృత = చేయఁబడిన, అనత = నమ్రులగు భక్తులయొక్క, మనః = మనస్సునందు, వాసా = నివాసు

ముకలిగినట్టి, కాపి=ఒకానొక, కలా=శ్రీరామస్వరూపిణియగుకల, (అస్మాన్=మమ్ము లను) సదా=ఎల్లప్పుడు, పాయాత్=రక్షించుఁగాక. ౭౦

తా. ఏకల లంకాపురజనులను మాటిమాటికి జళిపించినదో, వానకాలమునఁ బ్రబలిన మేఘమువలె నల్లని శరీరకాన్తిఁగలిగినట్టిదియు, నిర్మలయైనట్టిదియు, భక్తులకు మనోహరమైన యాకలను, రక్షించుననను గొప్ప నమ్మకముతో నమస్కరించుచున్నాను. ౭౦

శ్లో. స దాశరథి రవ్యా న్న
స్సదా శరధి ముద్వహాన్
సదాశరమణే ర్మిత్రమ్
సదాశరమణస్య యః. ౭౧

వ్యా. సదేతి॥ యః-సదా-శరధిం=తూణీరం ఉద్వహాన్, దాశానాం=నిషాదానాం-రమణః=గుహా-స్తేన-సహా-వర్తత ఇతి-తథోక్తస్య, సన్=సజ్జనః-ఆశరమణిః=రక్షశ్శ్రేష్ఠః-విభీషణ ఇత్యర్థః, తస్య-మిత్రం=సుహృత్, సః దాశరథిః నః అవ్యాత్=రక్షేత్. ౭౧

టీక. యః=ఏరాముడు, సదా=ఎల్లప్పుడు, శరధిం=అంబులపొదిని, ఉద్వహాన్=వహించినవాడై, సదాశరమణస్య=బోయవాండ్రకు దొరయగు గుహునితోఁగూడిన, సదా....ణేః—సత్=సజ్జనుడైనట్టియు, ఆశరమణేః=రాక్షసశ్రేష్ఠుడైన విభీషణునకు, మిత్రం=స్నేహితుడు, (ఆసీత్=ఆయెనో) సః=ఆ, దాశరథిః=రాముడు, నః=మమ్ములను, అవ్యాత్=రక్షించుఁగాక. ౭౧

తా. స్పష్టము. ౭౧

శ్లో. కమలాకమలాపతియో ర్వివర్తౌ
సతతం కావపి దమ్పతీ భజామః
జనకో జనకోమళ స్స చా౽జి
ర్భువి యాభ్యా మిహ పుత్రిణా వభూతామ్. ౭౨

వ్యా. కమలేతి॥ ఇహ=భువి, జనకోమళ ఇతి మధ్యమణి న్యాయేన ఉభయత్రాఽన్వేతి జనకః,జనకోమలః, అజస్యాపత్యంపుమాన్ అజిః-స్స-దశరథశ్చ, యాభ్యాం పుత్రిణౌ=పుత్రీమాన్-పుత్రవాంశ్చ, అభూతాం, కమలాకమలాపతియోః=లక్ష్మీనారాయణయో ర్వివర్తౌ=రూపాంతరేణ పరిణతౌ, కావపి దమ్పతీ సీతారామా విత్యర్థః, సతతం భజామః వసన్తమాలికావృత్తమ్. ౭౨

టీక. ఇహ = ఈ, భువి = భూమియందు, జనకోమలః = జనులకు మనోహరుఁడగు (ఇది దశరథునకును విశేషణమగును) జనకః = జనక మహారాజును, అజః = అజమహారాజునకుఁ గుమారుఁడగు దశరథ మహారాజును, యాభ్యాం = ఏదంపతులచేత, పుత్రిణౌ = సంతానముకలవారలు—మంచిపుత్రుఁడును, మంచిపుత్రికయును కలవారలనుట, అభూతాం = అయిరో, కమలా కమలాక్షయోః = లక్ష్మీనారాయణులయొక్క, వివర్తౌ = అవతారరూపులగు, తావపి, అనిర్వాచ్యులగు, (తౌ = ఆ) దమ్పతీ = జాయాపతులను, (సీతారాములను) భజామః = సేవించుచున్నాము. ౭౨

తా. స్పష్టము. ౭౨

శ్లో. నేతా భానుకులస్య పాతు కృపయా సీతాపతి స్సన్తతమ్
సీతా యేన దివం నిశాచరగణాః పూతా ప్యహల్యా ఽభవత్
ధూతాఘం సతు మాం విధాయ భగవాం స్త్రాతా నచే ద్రాఘవో
హా తావద్దురితావలేః కిల భవే త్సా తామసీ మే గతిః. ౭౩

వ్యా. నేతేతి॥ యేన, నిశాచరగణాః దివం సీతాః అహల్యాఽపి పూతా అభవత్ భానుకులస్య నేతా = నాయకః, స సీతాపతిః కృపయా సన్తతం పాతు స భగవాన్ = రాఘవస్తు మాం ధూతాఘం = నిష్పాపం, విధాయ న త్రాతా చేత్, తావతీ = అసంఖ్యేయా-దురితావలి-ర్యస్య-తథోక్తస్య మే సా తామసీ = తమోగుణసంబంధినీ, గతిః = అధోగతి రిత్యర్థః, నిరవధికపాపకారిత్వాదితిభావః భవేత్ హేతి ఖేదే, అపరిమితపాపకారిణో మమ కృపానిధి శ్రీరామఏవ దుర్గతే ర్నివారణే గతి రితి తాత్పర్యమ్. శార్దూలవిక్రీడితమ్. ౭౩

టీక. యేన = ఎవనిచేత, నిశాచరగణాః = రక్కసుల గుంపులు, దివం = స్వర్గమును, సీతాః = పొందించఁబడినవో, అహల్యాపి = అహల్యయు, పూతా = నిష్కల్మషురాలు, అభవత్ = ఆయెనో, భానుకులస్య = సూర్యవంశమునకు, నేతా = నాయకుఁడయిన, సః = ఆ, సీతాపతిః = శ్రీరామచంద్రుఁడు (నః = మమ్ములను) సన్తతం = ఎల్లపుడు, కృపయా = కరుణతో, పాతు = రక్షించుఁగాక, సః = ఆ, భగవాన్ = భగవంతుఁడైన, రాఘవః తు = శ్రీరాముఁడైతే, మాం = నన్ను, ధూతాఘం = పోఁగొట్టఁబడిన పాపములుగల వానినిగా, విధాయ = చేసి, త్రాతా = రక్షించువాఁడు, నచేత్ = కానియెడల, తావ...లేః—తావత్ = అంతటైన—మితిమీరినయనుట, దురితావలేః = పాపరాశిగల, మే = నాకు, సా = ప్రసిద్ధమైన, తామసీ = తమోగుణమును సంబంధించిన, గతిః = గతి—అధోగతియనుట, భవేత్కిల = అగునుకదా, హా = అయ్యో. ౭౩

తా. సృష్టిమొదలు నేటివరకు నేఁజేసినపాప సమూహమును నివారించి యధోగతి లేకుండఁజేయుటకు శ్రీరాముఁడే యాధారము. ౨౩

శ్లో. శ్రీమా నస్తి రఘూత్తమో మమ గతిః కా మానసీ మే వ్యథా
సా మాతా జగతాం విదేహతనుజా కామాయ యస్యా ౽భవత్
భూమానం న హి వేద యస్య తపసాం సీమా ప్రచేతస్సుతో
నామా౽ద్యాప్యుపదిశ్యతే స్మరభిదా క్షేమాయ కాశ్యాం నృణామ్.

వ్యా. శ్రీమానితి॥ శ్రీమాన్, రఘూత్తమో మమ గతి ర స్తి అతః మమ మానసీ వ్యథా కా? నాస్తీత్యర్థః, యస్య కామాయ = కామపురుషార్థాయ, జగతాం మాతా సా విదేహతనుజా = సీతా, అభవత్ తపసాం సీమా = అవధిః-పరాం కోటిం ప్రాప్తవానిత్యర్థః, స ప్రచేతసస్సుతః = ప్రాచేతసః-వాల్మీకిః, యస్య = రామస్య, భూమానః = మాహాత్మ్యం, వేద-వేత్తి, కాశ్యాం అద్యాపి నృణాం క్షేమాయ స్మరభిదా = శివేన, నామ = రామ ఇతి, ఉపదిశ్యతే, వృత్తం పూర్వవత్. ౨౪

టీక. సా = ప్రసిద్ధురాలయినట్టియు, జగతాం = లోకములకు, మాతా = తల్లియగు, విదేహతనుజా = సీతాదేవి, యస్య = ఎవనికి, కామాయ = కామపురుషార్థముకొఱకు, అభవత్ = అయ్యెనో, తపసాం = తపస్సులకు, సీమా = పొలిమేరయైనట్టి—సమస్త తపస్సుల నాచరించినట్టి యనుట, సః = ఆ, ప్రచేతస్సుతః = వాల్మీకి, యస్య = ఎవనియొక్క, భూమానం = మహిమను, వేద హి = తెలిసికొనుచున్నాడో, కాశ్యాం = కాశియందు, స్మరభిదా = మన్మథుని జంపిన శివునిచేత, అద్యాపి = ఇప్పుడును, నృణాం = మనుష్యులకు, క్షేమాయ = శుభముకొఱకు, యస్య = ఎవనియొక్క, నామ = (శ్రీరామయను) పేరు, ఉపదిశ్యతే = ఉపదేశింపఁబడుచున్నదో, (సః = ఆ) శ్రీమాన్ = శ్రీమంతుడగు, రఘూత్తమః = శ్రీరాముఁడు, మమ = నాకు, గతిః = దిక్కుగా, అస్తి = కలఁడు. (ఇట్లుండగా) మే = నాకు, మానసీ = మనస్సంబంధమైన, వ్యథా = దుఃఖము, కా = ఏమి (కలదు) ఏమియు లేదనుట. ౨౪

తా. సమస్తలోకములకు తల్లియగు సీతాదేవి యెవనికి ప్రియురాలయ్యెనో, మహర్షులలో నగ్రగణ్యుఁడగు శ్రీవాల్మీకి యెవ్వని మాహాత్మ్యమును, పూర్ణముగఁ దెలిసికొనెనో, కాశీపట్టణమున నిప్పటికిని జనులకు సద్గతిని గలిగించుటకై మరణకాలమున నెవ్వని నామమును, శివుఁడుపదేశించుచున్నాడో, అట్టి శ్రీరాముఁడు నాకు దిక్కుగ నుండగా మనోవ్యథయేమియు నుండనవసరము లేదు. ౨౪

శ్లో. శ్రీరామాయ నమో౽స్తు మే భగవతే ధారాధరాభాజుషే
వారాశౌ కలితో౽త్ర యేన దురితోత్తారాయ సేతు ర్నృణామ్

భారాణా మవతారణాయ ధరణే ర్నారాయణో యద్వపుః
క్రూరాణా మవధీ ద్గణా న్పలభుజాం ధీరాగ్రగణ్యో భువి. ౭౫

వ్యా. శ్రీరామేతి॥ ధీరాగ్రగణ్యః నారాయణః యద్వపుష్మాన్ = యదాకారస్సన్, ధరణేః = భూమేః, భారాణా మవతారణాయ క్రూరాణాం పలభుజాం = రక్షసాం గణాన్ - అవధీత్, యేనా త్ర = వారాశౌ, నృణాం దురితోత్తారాయ = పాపోత్తరణాయ, సేతుః కలితః = కృతః, తస్మై, ధారాధరస్య = మేఘస్య ఆభేవ-ఆభా-తాం-జుషత ఇతి-తథోక్తాయ, భగవతే శ్రీరామాయ మే నమోఽస్తు. వృత్తం పూర్వవత్. ౭౫

టీక. ధీరాగ్రగణ్యః = ధీరులలో శ్రేష్ఠుడైన, నారాయణః = విష్ణుమూర్తి, యద్వపుష్మాన్ = ఏ శ్రీరామశరీరముకలవాడగుచు, ధరణేః = భూమియొక్క, భారాణాం, బరువులయొక్క—బరువులనమాట, అవతారణాయ = దించుటకొఱకు, భువి = భూమియందు, క్రూరాణాం = ఘాతుకులైన, పలభుజాం = మాంసముఁదిను రాక్షసులయొక్క, గణాన్ = గుంపులను, అవధీత్ = చంపెనో, అత్ర = ఈభూమియందు, యేన = ఎవనిచేత, వారాశౌ = సముద్రమున, నృణాం = మనుష్యులయొక్క, దురితోత్తారాయ—దురిత = పాపములనుండి, ఉత్తారాయ = దాటించుటకొఱకు, సేతుః = సేతువు, కలితః = కట్టఁబడెనో, ధారా.... జుషే—ధారాధర = మేఘముయొక్క, ఆభా = కాన్తివంటి కాన్తిని, జుషే = పొందినట్టియు, భగవతే = భగవంతుడైన, (తస్మై = ఆ) శ్రీరామాయ = శ్రీరామునికొఱకు, మే = నాయొక్క, నమః = వందనము, అస్తు = అగుఁగాక. ౭౫

తా. శ్రీమన్నారాయణుడు రామావతారమునొంది దుష్టులగు రాక్షసులఁజంపుట వలన భూమియొక్క బరువు తగ్గింది సముద్రమున సకలజనులకు దర్శనముచేసినంతనే సమస్తపాపముల నశింపఁజేయుటకై సేతువును కట్టెనో, యట్టి భగవంతునికొఱకు నా నమస్కారమగుఁగాక. ౭౫

శ్లో. నీలాయా ఽస్తు మహారాజనే మమ నతిః కాలాత్మనే కైకసీ
బాలానాం తు విభీషణస్య మహతే మూలాయ సత్సంపదామ్
వేలాతీతసురూపదర్పమదన వ్రీళావహశ్రీజుషే.
లీలాకల్పితసేతవే జలనిధౌ నీలాదిభి ర్వానరైః. ౭౬

వ్యా. నీలాయేతి॥ కైకసీబాలానాం-రావణాదీనాం, కాలాత్మనే = కాలరూపిణే, విభీషణస్యతు-తుశబ్దో విశేషద్యోతకః, సంపదాం మహతే మూలాయ = మహాకారణాయ, వేలాతీతః = మర్యాదాఽతిక్రాన్తః-సురూపదర్పః = సౌన్దర్యగర్వః - యస్య-తస్య-మదనస్య-వ్రీళావహాం = లజ్జాకరాం-శ్రియం = శోభాంజుషత-ఇతి-తథోక్తాయ,జల

నిధౌ నీలాదిభి ర్వానరైః లీలాకల్పిత సేతవే, నీలాయ = శ్యామాయ, మహౌజసే, తస్మై నాధ్యవసితాయ-రామాయ మమ నతి రస్తు వృత్తం పూర్వవత్. ౭౨

